



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 336 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 22 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# నాలా చట్టం రద్దు



- ముసాయిదాకు మంత్రివర్గ ఆమోదం
- పట్టణాల అభివృద్ధికి ఛార్జీల వసూళ్లు
- ఆ నిధితో పట్టణాల్లో రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణం
- పర్యాటక ప్రాజెక్టులు గడువులోగా పూర్తి చేయాల్సిందే
- లేకుంటే భూకేటాయింపులు రద్దు
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో నాలా చట్టం రద్దు ముసాయిదా బిల్లును మంత్రిమండలి ఆమోదించింది. ఈ చట్టం రద్దు నేపథ్యంలో మరిన్ని పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ చట్టాలకు సవరణలు చేసేందుకు నిర్ణయించింది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు మళ్లించే విధానంలో ఏక రూప ప్రక్రియను తీసుకురానున్నారు. పట్టణాభివృద్ధి సంస్థల్లో ఎక్స్‌టర్నల్ డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేస్తారు. అలా వచ్చే మొత్తాన్ని ఆయా ప్రాంతాల్లో పెద్ద పెద్ద రోడ్లు, ఫ్లై ఓవర్లు, ప్రాంతీయ పార్కులు, ఇతర నగర సౌకర్యాలు కల్పించేందుకు ఖర్చు చేస్తారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994లోని సబ్ సెక్షన్ 3లో సబ్ సెక్షన్ 60 కింద అదనంగా మరో క్లాజ్ చేరుస్తూ ఆర్డినెన్స్ రూపొందించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలియజేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మంత్రివర్గ నిర్ణయాలను సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విలేకర్లకు వివరించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి భూములు కేటాయించే విధానాల్ని - మిగతా2లో




## పెట్రోల్, డీజిల్ ధరల భారం ప్రజలపై పడనివ్వం

- ప్రజలకు అందుబాటు ధరల్లో ఇంధనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- అంతర్జాతీయంగా ధరలు పెరిగినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయి
- ఎక్సైజ్ సుంకం తగ్గింపుతో వినియోగదారులకు ఊరట కల్పించాం
- ఇథనాల్ మిశ్రమంతో రైతులకు రూ.1.25 లక్షల కోట్లకు పైగా చెల్లింపులు
- విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తూ ఇంధన భద్రతకు చర్యలు

5లో

## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ



- రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు.
- ఇది కుటుంబ అభద్రతాభావం అయి ఉండొచ్చు
- యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ

6

## 'ఓట్ల చోరీ'తో ఫలితాలు తారుమారు



- ఎన్నికల సంఘంతో కాషాయ పార్టీ కుమ్మక్కై ఓట్ల అవకతవకలకు పాల్పడేందుకు అనుమతించబోం
- ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట ఓట్ల చోరీకి కాషాయ పార్టీ యత్నిస్తోంది

6



## సింహం ఎప్పటికీ సింహమే

- పవర్‌ఫుల్ డైలాగ్‌తో.. పొత్తుపై విజయ్ క్లారిటీ
- వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదు
- ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు
- మాది స్వార్థపూరిత కూటమి కాదు.. ఆత్మగౌరవ కూటమి
- బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు.. ఎనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు

6

# పక్కదారి పడుతున్నా.. ఎరువులు?

- రాష్ట్రానికి కోటా మేరకు వచ్చినట్లు గణాంకాలు
- పీఏసీఎస్, డీసీఎంఎస్, ఆర్ఎస్‌కేల్లో నిల్వలు నిల్
- మార్కెట్‌లో బస్తాకు రూ.200 వరకు అధికం
- కఠిన చర్యలు కరవు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో యూరియా, డీఏపీ ఎరువుల ధరలను వ్యాపారులు పెంచేశారు. కొన్నిచోట్ల రైతులకు అందుబాటులో ఉంచడం లేదు. యూరియా బస్తా రూ.266 చొప్పున అమ్మాల్సి ఉండగా, బహిరంగ మార్కెట్లో రూ.350–375 వరకు వసూలు చేస్తున్నారు. డీఏపీ బస్తా రూ.1,350 కాగా, రూ.1,550 తీసుకుంటున్నారు. దీంతో రైతులు ప్రాథమిక సహకార పరపతి సంఘాలు(పీఏసీఎస్), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలు(డీసీఎంఎస్), - మిగతా2లో



## బ్యాంకులపై.. భారీగా ఫిర్యాదులు!

- సేవల్లో వైఫల్యంపై పెరుగుతున్న కంప్లైంట్లు
- సామాజిక మాధ్యమాల్లోనూ కస్టమర్ల వికరువు
- అంబుడ్స్‌మన్ కూవెల్లువెత్తుతున్న విన్నపాలు

6

# డీఎస్సీ మెరిట్ జాబితా నేడే

**అధికారిక వెబ్‌సైట్లలోనే సమాచారం పొందాలి**
**వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్లు అందిస్తాం**
**వెరిఫికేషన్‌కు ముందు సర్టిఫికెట్ల అప్‌లోడ్ తప్పనిసరి**
**మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి వెల్లడి**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

మెగా డీఎస్సీ మెరిట్ జాబితాను శుక్రవారం విడుదల చేయనున్నారు. డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారుల వెబ్‌సైట్‌లో ఈ జాబితాలను అందుబాటులో ఉంచనున్నట్లు డీఎస్సీ–2025 కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి వెల్లడించారు. అభ్యర్థులు ఈవెబ్‌సైట్‌ల నుంచి మాత్రమే సమాచారం పొందాలని సూచించారు. దళారుల మాటలు, తప్పుడు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని అభ్యర్థులకు సూచించారు. మెగా డీఎస్సీ పరీక్షలను షెడ్యూలు ప్రకారం, సాంకేతిక భద్రతతో, పారదర్శకంగా, పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. తర్వాత టెట్ మార్కులను సరిచేసుకోవడానికి అభ్యర్థులకు తగిన సమయం ఇచ్చామని, అభ్యర్థుల స్కోర్ కార్డులు - మిగతా2లో

# దివ్యాంగుల పెన్షన్ టెన్షన్

సదరం సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పేరిట కూటమి ప్రభుత్వం లక్ష మంది దివ్యాంగుల పెన్షన్లను రద్దు చేసింది. వారందరికీ సెప్టెంబర్ నుంచి పింఛన్లు నిలిపివేస్తున్నట్టు అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ చర్యతో దివ్యాంగులంతా ఆందోళన చెందుతున్నారు. 'దివ్యాంగుల పెన్షన్లు కూడా వదలరా.. మీకు మనసెలా వచ్చింది' అంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. కాలు, చేయి కూడదీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళనలకు దిగుతున్నారు. వరుస ఆందోళనులతో రాష్ట్రం అట్టుడుకుతోంది.

ఆందోళనల్లో భాగంగా అనంతపురంలో గురువారం పెట్రోల్ పోసుకుని ఉద్దీప్ సింహ అనే దివ్యాంగుడు ఆత్మహత్యాయత్నం చేశారు. బాముట్లలో చల్లా రామయ్య అనే దివ్యాంగుడు సెల్ టవర్ ఎక్కిన ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేయగా.. అనంతపురంలో కలెక్టరేట్ ఎదుట దివ్యాంగులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై అర్ధనగ్నంగా పడుకుని సర్కారు తీరును ఎండగట్టారు. తిరుపతి కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలో నిర్వహించగా.. సుమతి అనే దివ్యాంగురాలు సొమ్మసిల్లి పడిపోయింది. ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. కలెక్టరేట్‌లోకి అధికారుల్ని వెళ్లనివ్వకుండా అడ్డుకున్న దివ్యాంగులు ప్రభుత్వానికి తమ ఉసురు తప్పక తగులుతుందంటూ శాపనార్థాలు పెట్టారు. కాగా.. పింఛన్ తొలగించారన్న మనోవేదనతో అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన దివ్యాంగురాలు మెండు గంగాభవాని (45) గురువారం ప్రాణం విడిచిందని స్థానికులు తెలిపారు.

**అనంతపురంలో తీవ్ర ఉద్రిక్తత**

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సంయుక్తంగా గురువారం అనంతపురం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. దివ్యాంగుల రాస్తారోకో చేపట్టడంతో కలెక్టరేట్ ఎదుట రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అక్కడే హక్కుల వేదిక కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షుడు ఉద్దీప్ సింహ ఒంటిపై పెట్రోల్ పోసుకుని లైటర్‌తో అంటించుకునే ప్రయత్నం చేయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. పోలీసులు లైటర్ గుంజుకుని ఉద్దీప్ సింహపై నీళ్లు పోశారు.

అనంతరం దివ్యాంగులు ఎండలో రోడ్డుపై అర్ధనగ్నంగా పడుకుని నిరసన తెలిపారు. 'సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేశ్, జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేల్లారా రండి.. మీ ప్రభుత్వంలో మాకు జరిగిన అన్యాయం చూడండి' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. డీఆర్‌ఓ మలోల, డీఆర్‌డీఏ పీడీ శైలజ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన అక్కడికి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దివ్యాంగులు వారితో మాట్లాడేందుకు నిరాకరించడంతో కలెక్టర్ వినోద్‌కుమార్ అక్కడకు చేరుకుని వారితో మాట్లాడారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు వసంతకుమార్, కార్యదర్శి రాజేష్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కో%-%ఆర్డినేటర్ హరినాథరెడ్డి దివ్యాంగులకు పింఛన్ ఎలా తొలగించారో వివరించారు. దీంతో కలెక్టర్ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ ఆత్మారామ్‌ను పిలిపించారు. కళ్లెదుట వైకల్యం కనిపిస్తున్నా తక్కువగా ఉన్నట్లు వైద్యులు ఎలా సర్టిఫికెట్ ఇస్తారని ప్రశ్నించారు. వెంటనే అందరికీ మరోసారి రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు.



దివ్యాంగుల ఆందోళనకు వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం నగర అధ్యక్షుడు కాలేషా తదితరులు మద్దతు తెలిపారు.

**సెల్ టవర్ ఎక్కి నిరసన**

పెన్షన్లు తొలగించటంతో బాపట్లలో దివ్యాంగులు గురువారం కదం తొక్కారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి నిరసన చేపట్టారు. రాష్ట్ర సంచార జాతుల సంక్షేమ సంఘం నాయకుడు చల్లా రామయ్య తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గల సెల్ టవర్ ఎక్కి సమస్య పరిష్కరించే వరకు దిగేది లేదని భీష్మించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని, బాపట్ల జిల్లాలో 3,824 దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రామయ్యకు మద్దతుగా సెల్ టవర్ వద్ద నినాదాలు చేస్తున్న శరత్ అనే వ్యక్తిని పోలీసులు బలవంతంగా వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఆందోళనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో సెల్ టవర్ వద్ద నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులను పోలీసులు తరిమికొట్టారు. పోలీసులకు ఎదురు తిరిగిన నలుగురిని బలవంతంగా పోలీస్ స్టేషన్లకు లాక్కెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేరుగు నాగార్జున డీఎస్పీ రామాంజనేయులు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగింది. ఎట్టకేలకు దివ్యాంగుల పెన్షన్లు తొలగింపుపై అర్జీని మేరుగు నాగార్జునతో కలిసి చల్లా రామయ్య ఆర్డీవో గ్లోరియాకు అందజేశారు. కాగా.. సెల్ టవర్ ఎక్కిన చల్లా రామయ్యపై కేసు నమోదు చేసినట్టు సీఐ రాంబాబు తెలిపారు.

**తిరుపతిలో దివ్యాంగుల ధూంధాం**

తొలగించిన పింఛన్లు వెంటనే పునరుద్ధరించాలంటూ దివ్యాంగులు తిరుపతి కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా చేపట్టారు. కలెక్టరేట్‌లోకి అధికారులెవరినీ వెళ్లనీయకుండా.. లోపల ఉన్న వారిని బయటకు రాకుండా గేటుకు అడ్డంగా బైఠాయించి నిర్బంధించారు. మండుటెండలో ధర్నా చేయుటంతో సుమతి అనే దివ్యాంగురాలు సొమ్మసిల్లిపడిపోయింది. చికిత్స నిమిత్తం ఆమెను ఆసుపత్రికి తరలించారు. 75 శాతం నుంచి 90 శాతం ఉన్న వైకల్యం కూటమి ప్రభుత్వం వచ్చాక 40 శాతానికి ఎలా తగ్గిపోతుందని నిలదీశారు. వైద్యుల్ని దివ్యాంగుల వద్దకే పంపించి న్యాయం జరిగేలా చూస్తానని కలెక్టర్ వెంకటేశ్వర్ ఫోన్‌లో దివ్యాంగులకు హామీ ఇచ్చారు. దివ్యాంగుల ఆందోళనకు వైఎస్సార్‌సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మద్దతు తెలిపారు.

**దివ్యాంగుడి పింఛన్ కోత.. నిరుపేద కుటుంబం గుండెకోత**

' పింఛన్ రీవెరిఫికేషన్ పేరుతో వైకల్య శాతం తగ్గింపు
' ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు

కూటమి ప్రభుత్వం వైకల్య శాతాన్ని తగ్గించడంతో పింఛన్ తగ్గిపోతుందని ఆ కుటుంబం ఆందోళన చెందుతోంది. విజయవాడ భవానీపురం 40వ డివిజన్‌కు చెందిన పొందుగుల చిన్నపరెడ్డి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. 2022లో చెట్టుమీద నుంచి పడటంతో వెన్నుపూస పూర్తిగా దెబ్బతింది. కాళ్లు రెండూ చచ్చుబడిపోయి పూర్తిగా మంచానికి పరిమితమయ్యాడు. వైద్యులు పరీక్షించి 90శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువీకరిస్తూ సదరం సర్టిఫికెట్ జారీ చేశారు. చిన్నపరెడ్డి బాగోగులు చూసుకోవడమే అతని భార్యకు సరిపోతోంది. కుటుంబ పోషణ, కుమార్తె చదువు భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో ఆ కుటుంబం 2023వ సంవత్సరంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసింది. పెద్ద మనసుతో ఆయన ఆదుకున్నారు. రూ.10 లక్షల ఆర్థిక సాయం చేశారు. అప్పటి కలెక్టర్ ఢిల్లీరావు స్వయంగా బాధితుడి ఇంటికి వెళ్లి ఈ సాయం చెక్కు అందజేశారు. సామాజిక పింఛన్ రూ.10వేలు మంజూరు చేశారు. వచ్చే పెన్షన్‌తో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక చిన్నపురెడ్డి పింఛన్‌ను రీ వెరిఫికేషన్ చేసి.. వైకల్యాన్ని 85 శాతంగా చూపుతూ సదరం సర్టిఫికెట్ జారీ చేశారు. పింఛన్ రూ.6 వేలే వస్తుందని అధికారులు నోటీసులిచ్చారు. దీంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్లింది. ఈ పరిస్థితుల్లో తాము బతికేదెలా అంటూ ఆందోళన చెందుతోంది.

# ఓటమి భయంతో కూటమి కుట్ర

చిన్న వార్డులోను ఓటమి భయం వెన్నాడుతున్న కూటమి నేతలు కుట్రలు పన్ని వార్డును విచ్ఛిన్నం చేశారు. ఉప ఎన్నికల సమయంలో వార్డులో ప్రాంతాలను తొలగించకూడదని నిబంధనలున్నా.. నేతల కుట్రకు అధికారులు వత్తాసు పలికారు. వార్డులోంచి ఈ ప్రాంతాలను ఎందుకు తొలగించారని స్థానికులు ప్రశ్నిస్తే అధికారులు నీళ్లు నములుతున్నారు. 484 ఓట్లున్న ఈ ప్రాంతాలు వైఎస్సార్‌సీపీకి అనుకూలమైనవనే కారణంతోనే ఈ దురాగతాలకు పాల్పడ్డారని తెలుస్తోంది. పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీలో ఈ అప్రజాస్వామిక పనులు యథేచ్ఛగా సాగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్ రెడ్డి.. దాచేపల్లి, నడికుడి పంచాయతీలను కలిపి దాచేపల్లి నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేయించారు. ఈ నగర పంచాయతీకి 2023లో తొలి ఎన్నికలు జరిగాయి. మూడోవార్డు నుంచి విజయం సాధించిన మునగా రమాదేవి వైఎస్సార్‌సీపీ తరఫున తొలి నగర పంచాయతీ చైర్‌పర్సన్ అయ్యారు. అప్పుడు ఈ వార్డులో 1,596 ఓట్లున్నాయి. రమాదేవికి 189 ఓట్ల మెజార్టీ లభించింది. తరువాత అనారోగ్యంతో రమాదేవి మరణించడంతో మూడోవార్డుకు ఉప ఎన్నిక నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఉన్నతాధికారులు నగర పంచాయతీ అధికారులను ఆదేశించారు. దీంతో కూటమి నేతల్లో భయం మొదలైంది. ఈ వార్డులో గెలిచే సత్తా లేదు కాబట్టి వార్డునే విచ్ఛిన్నం చేయాలని కుట్రపన్నారు. వారు చెప్పినట్లే అధికారులు చేసేశారు. గతంలో ఈ వార్డు పరిధిలో ఉన్న చేపలగడ్డ, రంగనాయకస్వామి దేవాలయం, బొడ్రాయి సెంటర్ ప్రాంతాలను ఈ వార్డు నుంచి తొలగించారు. గతంలో 1,596 ఓట్లున్న ఈ వార్డులో ఇప్పుడు 1,112 ఓట్లు మాత్రమే ఉన్నట్లు అధికారులు ఓటర్ల జాబితా నమూనా సిద్ధం చేశారు. ఈ వార్డు నుంచి తొలగించిన మూడు ప్రాంతాల్లో 484 ఓట్లున్నాయి.




**స్పందించని కమిషనర్**

ఈ విషయంలో నగర పంచాయతీ కమిషనర్ జి.వెంకటేశ్వర్లు వ్యవహారశైలి వివాదస్పదంగా మారింది. ఉప ఎన్నిక నేపథ్యంలో తమ ప్రాంతాలను వార్డులోంచి ఎందుకు తీసేశారని అడిగితే ఆయన స్పందించడంలేదని ఆయా ప్రాంతాల వారు చెబుతున్నారు. ఉప ఎన్నిలో టీడీపీకి అనుకూలంగా పనిచేసేలా ఆయన వ్యవహారశైలి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## నాలా చట్టం రద్దు

-మొదటిపేజీ తరువాయి

మార్చబోతున్నారు. భూములు కేటాయించే క్రమంలో ఆయా సంస్థల అనుభవం, డీపీఆర్‌ల మూల్యాంకనం, ప్రాజెక్టు అమలు కాలపరిమితి వంటివి పరిగణనలోకి తీసుకుంటారు. దరఖాస్తుదారు అంచనా వేసిన ప్రాజెక్టు వ్యయంలో 50% నెట్‌వర్త్ ఉండాలి. పేరెంట్ కంపెనీకి 76% వాటా ఉండాలి. కన్సార్షియంలో గరిష్ఠంగా ముగ్గురు సభ్యులు ఉండాలి. ప్రధాన సభ్యునికి 51%, మిగిలిన ఇద్దరికి కనీసం చెరో 20% వాటా ఉండాలి. పర్యాటక ప్రాజెక్టులకు భూమి అప్పగించిన మూడు నెలల్లోపు పనులు ప్రారంభించాలి. పెద్ద ప్రాజెక్టులను రెండేళ్లలోగా, మెగా ప్రాజెక్టులను మూడేళ్లు, అంతకన్నా మెగా ప్రాజెక్టులను నాలుగేళ్లలోగా పూర్తి చేయాలి. లేకపోతే కేటాయించిన భూములను రద్దు చేసేలా విధానం మార్చబోతున్నారు.

**అమరావతిలో అభివృద్ధికి..**

అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు ఆమోదించాలనీ నిర్ణయం. ఆ సిఫార్సులకు అనుగుణంగా సీఆర్‌డీఏ కమిషనర్ తగిన చర్యలు తీసుకునేందుకు అనుమతి.

రాజధాని ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటయిన విట్, ఎస్‌ఆర్‌ఎం విద్యాసంస్థల విస్తరణకు మరో 100 ఎకరాల చొప్పున భూ కేటాయింపులకు ఆమోదం. ఎకరం రూ.2 కోట్లకు కేటాయిస్తారు.

అమరావతిలో ల్యాండ్ పూలింగ్ విధానంలోని జోన్లలో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి, ఏడేళ్ల నిర్వహణ పనులకు ఈపీసీ విధానంలో టెండర్లు ఆహ్వానించేందుకు ఆమోదం. ఈ జోన్లలో అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పనను రూ.904 కోట్లతో చేపట్టేందుకు పాలనామోద ప్రతిపాదనలకు పచ్చజెండా.

అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలో మంచినీటి వసతుల కల్పనకు 43, 44 ప్యాకేజీల్లో ఎల్–1 బిడ్డర్లకు పనులు అప్పగించేందుకు ఆమోదం.

## డీఎస్సీ మెరిట్ జాబితా నేడే

-మొదటిపేజీ తరువాయి

విడుదల చేసిన తర్వాత కూడా ప్రతిభ కనబరిచిన ఏ అభ్యర్థీ నష్టపోకూడదనే ఆలోచనతో టెట్ మార్కుల వివరాలు సవరించుకోవడానికి ఆఖరి అవకాశం కూడా ఇచ్చామని తెలిపారు. స్పోర్ట్స్ కోటా మెరిట్ జాబితా పూర్తయిన నేపథ్యంలో మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేశామని వివరించారు. కాగా, మెరిట్ లిస్టు ఆధారంగా డీఈవోలు ఆయా జిల్లాల్లో పోస్టుల సంఖ్యకు అనుగుణంగా కటాఫను నిర్ణయించనున్నారు. ఎంపికైన అభ్యర్థులను ఒక ఉద్యోగానికి 1:1 ప్రాతిపదికన సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలుస్తారు. వెరిఫికేషన్‌కు పిలవడమంటే ఉద్యోగానికి ఎంపికైనట్లే!

**వెరిఫికేషన్‌కు ముందే సర్టిఫికెట్ల అప్‌లోడ్**

వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టుల నియామక ప్రక్రియలో భాగంగా 'జోన్ ఆఫ్ కన్సిడరేషన్'లోకి వచ్చిన అభ్యర్థులకు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్ అందిస్తామని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు ఇటీవల తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం, గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్లు జెరాక్స్ కాపీలు, 5 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు వ్యక్తిగతంగా హాజరుకావాల్సి ఉంటుందన్నారు. వెరిఫికేషన్‌కు హాజరుకావడానికి ముందే సంబంధిత సర్టిఫికెట్లను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరని తెలిపారు. వెరిఫికేషన్ సమయంలో సమర్పించాల్సిన సర్టిఫికెట్ల వివరాల చెక్ లిస్ట్ డీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో అభ్యర్థి హాజరు కాకపోయినా, సరైన సర్టిఫికెట్లు సమర్పించకపోయినా, తగిన విద్యార్హతలు లేనట్లుగా రుజువైనా.. మెరిట్ లిస్టులో తర్వాత ఉన్న అభ్యర్థికి అవకాశం ఇస్తారు. ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తామంటూ దళారులు చెప్పే మాటలు, సోషల్ మీడియా వేదికగా అసత్య వదంతులను నమ్మి మోసపోవద్దని డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి సూచించారు. దుష్ప్రచారం ద్వారా అభ్యర్థులను ఆందోళనకు గురిచేయడంతో పాటు వారి మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇలాంటి వదంతులను సృష్టించి, వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులు కేవలం డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న ప్రకటనలు, నోటిఫికేషన్లు, ఫలితాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అభ్యర్థుల వ్యక్తిగత స్కోర్లు, మెరిట్ లిస్ట్, ఎంపిక జాబితాలు, నియామక ఉత్తర్వులు మెగా డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్, జిల్లా విద్యాధికారి వెబ్‌సైట్, క్యాండిడేట్ లాగిన్‌లో, ప్రభుత్వం ద్వారా విడుదల చేసే పత్రికా ప్రకటనల ద్వారా మాత్రమే తెలియజేస్తామని తెలిపారు.

## పక్కదారి పడుతున్నా.. ఎరువులు?

-మొదటిపేజీ తరువాయి

రైతు సేవా కేంద్రాలకు(ఆర్‌ఎస్‌కే) వెళ్తున్నారు. అక్కడేమో స్టాక్ అరకొరగా ఉంది. పైగా పీఏసీఎస్‌లపై కొత్తగా నియమించిన త్రిసభ్య సంఘాల సిఫార్సులు అధికం కావడంతో 200 టన్నుల ఎరువులు వచ్చినా ఒక్కరోజులోనే ఖాళీ అవుతున్నాయి. కేటాయింపులు ఎక్కువగా తీసుకొని, రైతులకు సరిపడా అందించడంలో మార్క్‌ఫెడ్ వైఫల్యం కన్పిస్తోంది. భారీగా ఎరువులు పక్కదారి పడుతున్నట్లు కేంద్రం హెచ్చరిస్తున్నా, కఠిన చర్యలు లేవు.

**సాగు తగ్గినా, పెరిగిన అమ్మకాలు**

ఖరీఫ్ సాధారణ విస్తీర్ణంలో ఈ ఏడాది ఇప్పటికి 65%లోపే పంటలు సాగయ్యాయని వ్యవసాయ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రసాయన ఎరువులు ఎక్కువగా వాడే మిరప, పత్తి సాగు కూడా తగ్గిపోయింది. రాయలసీమలో ప్రధాన పంట వేరుశనగ కేవలం 4.45 లక్షల ఎకరాలు (సాధారణంలో 32%) మాత్రమే సాగైంది. నాగార్జునసాగర్ ఆయకట్టులో వరి నాట్లు మొదలే కాలేదు. ఖరీఫ్ అవసరాలకు 16.76 లక్షల టన్నుల ఎరువులు కేటాయించగా, ఇప్పటికే 11.45 లక్షల టన్నుల అమ్మకాలు పూర్తయ్యాయి. సెప్టెంబరు ఆఖరు వరకు ఖరీఫ్ సమయం ఉంది. ఓ పక్క పంటల సాగు తక్కువగా ఉన్నా, ఎరువులు మాత్రం తెగ అమ్ముడైపోతున్నాయి. అదేమంటే, రైతులు ముందే కొనుక్కుని దాచుకుంటున్నారని అధికారులు చెబుతున్నారు. అలాంటివారు 5 శాతమైనా ఉండరని క్షేత్రస్థాయి వాస్తవాలు సూచిస్తున్నాయి.

**ఎక్కడ చూసినా ఎక్కువ ధరలే**

ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొవ్వ, నందిగామ, గుడివాడ, పామర్రు, కంకిపాడు, మచిలీపట్నం ప్రాంతాల్లో వ్యాపారులు ఎరువులకు అధిక ధరలు వసూలు చేస్తున్నారు. పురుగు మందులు కొంటేనే యూరియా బస్తా అని లింకులు పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు.

కాకినాడ జిల్లా గండేపల్లి సహకార సంఘానికి యూరియా చేరడమే ఆలస్యం.. వెంటనే అయిపోయింది. పెద్దాపురం పీఏసీఎస్‌కు 170 టన్నులు కేటాయిస్తే, 2 రోజుల్లోనే ఖాళీ అయ్యింది.

విజయనగరం జిల్లాలో వరి నాట్లు ముమ్మరమైన ప్రస్తుత తరుణంలో ఎరువుల కొరత వేధిస్తోంది. 6 వేల టన్నుల యూరియా అవసరం కాగా, 850 టన్నులు మాత్రమే ఉంది. రైతు సేవా కేంద్రాల్లో నిల్వలు లేవు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఒక్కో బస్తాపై రూ.200 అధికంగా వసూలు చేస్తున్నారు.

మార్క్‌ఫెడ్‌కు కోటా పెంచొచ్చుగా!

ప్రైవేటు వ్యాపారులైతే యూరియా రవాణా ఖర్చులు సొంతంగా భరించాలి. ఆ మేరకు లాభాలేసుకుని బస్తాకు రూ.100–200 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అదే మార్క్‌ఫెడ్ రవాణా ఖర్చుల్ని ప్రభుత్వమే భరిస్తుంది. అందుకే సొసైటీలు, డీసీఎంఎస్, ఆర్‌ఎస్‌కేల్లో ఎమ్మార్పీ ధరకు విక్రయిస్తున్నారు. రైతులూ వస్తున్నారు. రాష్ట్రానికొచ్చే ఎరువుల్లో 50% మార్క్‌ఫెడ్‌కు, 50% ప్రైవేటు దుకాణదారులకు కేటాయిస్తున్నారు. మార్క్‌ఫెడ్‌కు కోటా పెంచితే రైతులకు ఎరువులు వాస్తవ ధరతో అందుబాటులో ఉంటాయి. రవాణా ఖర్చుల రూపంలో ప్రభుత్వంపై అదనంగా రూ.10–15 కోట్ల భారం పడినా, రైతులకు ఒనగూరే లబ్ధితో పోల్చితే ఇదేమంత కష్టం కాదు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...






# పిల్లిసత్తిబాబు బ్లాక్మెయిల్ రాజకీయాలు మానుకోవాలి

.....పిల్లిరాజీనామాతో టిడిపికి మంచి రోజులు....

గత ఎన్నికలలో వైసిపి కోవర్ట్‌గా పని చేసిన పిల్లి...

**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్** టిడిపి రూరల్ కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేసిన పిల్లి సత్తిబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రూరల్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు.గురువారం రూరల్ లో పార్టీ నాయకులు కాకరపల్లి చలపతి,కముజు నెహ్రూ,గీశాల శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడారు.2014..19 మధ్య వైసీపీ నేతలతో కుమ్మకై ముఖ్యంగా చంద్రశేఖర్ రెడ్డికి అనుకూలంగా పనిచేసిన పిల్లి సత్తిబాబు ఏ ముఖం పెట్టుకుని నేడు పార్టీని విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. 2024 ఎన్నికలలో పార్టీ టికెట్ ఇవ్వలేదని ఆయన నివాసంలోనే చంద్రబాబు, లోకేష్ ఫ్లెక్సీలు తగలబెట్టిన సంఘటన నిజం కాదాని ప్రశ్నించారు. అదేవిధంగా ఎన్నికలలో తుతూ మంత్రంగా తిరిగారని పార్టీ కోసం పని చేసిన వారిని పట్టించుకోలేదని ఆరోపించారు. పార్టీ అధినేత చంద్రబాబు 2019..24 మధ్యలో జరిగిన సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీకి నిలబడిన అభ్యర్థులను పోటీ నుంచి ఉపసంహరింపజేసి వైసీపీకి అనుకూలంగా పనిచేసిన మాట వాస్తవం కాదని ప్రశ్నించారు.బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గా పనిచేస్తున్నప్పుడు పనికి ఆహార పథకంలో బియ్యం స్వాహా చేశారని సాక్షాత్తు తెలుగుదేశం ప్రభుత్వమే ఆయనపై కేసు పెట్టి జైలుకు పంపిందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా తూరంగిలో రోడ్డుకు సంబంధించి ఎమ్మెల్యేగా ఉన్న అనంతలక్ష్మి నిధులు దుర్వినియోగం చేశారని స్థానికులు కేసు వేశారని ఈ కేసులో ఆ తప్పు



రుజువు కావడంతో ఆమె ఐదు సంవత్సరాలు ఎన్నికల్లో పోటీ చేయకూడదని లోకాయుక్త తీర్పు చెప్పిందని వెల్లడించారు. తరచూ పార్టీ పై అలగడం, ఇంట్లో ఉండి పోవడం పిల్లి దంపతులకు ఆనవాయితీ అన్నారు.2024 ఎన్నికలలో ఆయన అ ఇష్టంగానే బయటి తిరిగేవారని ఆయన కుమారుడు వైసీపీ అభ్యర్థి కన్నబాబుకు మద్దతుగా ఎన్నికల్లో తిరగడమే కాకుండా డబ్బులు పంపిణీ చేశారని ఈ విషయాన్ని స్వయంగా రూరల్ ఎమ్మెల్యే నానాజీ బహిరంగంగా ప్రకటించారని తెలిపారు. సాక్షాత్తు శెట్టిబలిజ నాయకులను తాకట్టు పెట్టిన ఘనత వారిదే అన్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని, కన్నతల్లి లాంటి పార్టీని విమర్శించిన పిల్లి సత్తిబాబు పై అధిష్టనం తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లి సత్తిబాబు అవినీతి గురించి ఏ శెట్టిబలిజ నాయకుడిని అడిగినా ఆయన స్వార్థం గురించి చెబుతారు అన్నారు.

తను స్వార్థం కోసం రాజకీయ నాయకుల భార్యలపై కూడా నిందలు వేసిన పిల్లి సత్తిబాబు స్వభావం ఎలాంటిదో ప్రతి మహిళ గుర్తించాలి అన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగిందని తెలుగుదేశం అధ్యక్షుడు దేవు వెంకన్న ఆవేదన వ్యక్తం చేసి కన్నీళ్లు పెట్టుకున్నా రని గుర్తు చేశారు. ఆరుసార్లు పైగా వెంకన్న అధ్యక్షునిగా పనిచేసినప్పటికీ ఏ కార్యక్రమానికి తనను పిలవలేదని ఆయన బహిరంగంగా నిరూపించిన మాట వాస్తవం కాదా ని ప్రశ్నించారు.మేము చేసిన ఆరోపణలకు పిల్లి దంపతులు బహిరంగ చర్చకు రావాలని, సమయం వారిచ్చినా, మమ్మల్ని అడిగినా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏ ఎం సి ఛైర్మెన్ కోసం ఎన్ని ముడుపులు తీసుకున్నారో వాస్తవాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.. పిల్లి దంపతులు కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపి నాయకులు చెప్పిన మాటలు వల్లే వేస్తున్నారని ఇలాంటి బ్లాక్ మెయిల్ నాయకులు పై పార్టీ చర్యలు తీసుకోకపోతే పార్టీ నష్టపోయే అవకాశం ఉంటుంది అన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని ఇలాంటి చీ డపురుగులు పార్టీ నుంచి బయటికి పోతే పార్టీలో కొత్త రక్తం వస్తుందని వారు గుర్తు చేసారు. డామినేటెడ్ పదవుల్లో, అలాగే నియోజకవర్గానికి ఎమ్మెల్యేకు వచ్చిన నిధులలో 50% తనకి ఇస్తేనే పనిచేస్త అనిషరతులు చెప్పడం బ్లాక్ మెయిల్ కాదా అని ప్రశ్నించారు.ఈ మీడియా సమావేశం లో పార్టీ నాయకులు గుడాల లోవరోజు, వాసంశెట్టి శ్రీనివాస్, తుమ్మల వెంకన్న,ఏటుకూరి నాగమణి, వాసంశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల సమస్యల పరిష్కరించాలి

.....కాకినాడ రూరల్ ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట బ్లాక్ డే నిరసన...

....ముఖచిత్రం యాప్ రద్దు చేయాలి....



**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ రూరల్ ప్రాజెక్టు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నల్ల చీరలతో లాక్ డే నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా, కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ కార్యదర్శి పి.వీరమణి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా సమస్యలు పరిష్కరించాలని బ్లాక్ డే కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయిన ఐసిడిఎస్ అభివృద్ధికి నిధులు పెంచడం లేదన్నారు. ముఖ చిత్రం కి సంబంధించిన యాప్ల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన స్మార్ట్ ఫోన్ లో నెట్వర్క్, నెట్ ఇతర సౌకర్యాలు లేక రిపోర్టులు సక్రమంగా అందించక అధికారులు వేధింపులు ఎక్కువవుతున్నాయి అన్నారు. అంగన్వాడి సెంటర్లో రికార్డులో రాసి లబ్ధిదారులకు పోస్టుకాహారం అందజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముం దు యాప్ లు భారం తగ్గిస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందని విమర్శించారు. చంద్రబాబు పాలన విజన్ ఉంటుంది కానీ అంగన్వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లో నెట్వర్క్ ఉండటం లేదని విమర్శించారు. అనంతరం కాకినాడ రూరల్ ఎమ్మార్వో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, సెక్టార్ లీడర్లు రాజేశ్వరి, లక్ష్మి, తనుజ, వరలక్ష్మి, మహాలక్ష్మి, సత్యవేణి, చామంతి, అప్పలకొండ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాలనీ టిడిపి శ్రేణులు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక జెవిఆర్ అపార్ట్మెంట్ లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబుని జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాలనీ టిడిపి శ్రేణులు మర్యాదపూర్వంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు జీను మణి బాబు మండల టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వంగా కలిశామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, అప్పటి మీరందరూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కలిసి 1996లో పేదలకు జ్యోతుల నెహ్రూ కాలనీ ఏర్పాటుచేసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని తరువాత కాలనీకి మళ్ళీ ఆయనే సిమెంట్ రోడ్లు, మౌలిక వసతులు కల్పించాలని గుర్తు చేసుకున్నారు. జీను మణి బాబు గారి సహకారంతో కాల్ నేను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిశెట్టి కొండబాబు,అప్పికొండ నాగేశ్వరరావు, బురా తాతాజీ, గోళ్ళ చిట్టిబాబు, దేవరకొండ రమణ, బల్ల అప్పారావు, లోడగల రాంబాబు, చల్లా నాగేశ్వరరావు, ఏపూరి చిలకమ్మా, గోళ్ళ వెంకయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి






5%స్త్ర% టెక్నాలజీతో కొత్త సెల్ ఫోన్లు ఇవ్వాలి....

అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలి....

**కాకినాడసిటీ:విశ్వం వాయిస్ న్యూస్** అంగన్వాడీలకు ఇబ్బంది కలిగించే ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని కోరుతూ అర్బన్ తాసిల్దార్ కార్యాలయం వద్ద కాకినాడ నగరంలో ఉన్న అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి బేబీ రాణి హాజరై మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ యాప్ వల్ల అంగన్వాడి వర్కర్ల తో పాటు లబ్ధిదారులు, బాలింతలు చాలా ఇబ్బందులు పడుతున్నారని దీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని మన రాష్ట్రంలో 2019లో వేతనాలు పెంచారు కానీ నేటికీ వేతనాలు పెంచలేదని 2024లో 42 రోజులు సమ్మె అనంతరం మినిట్స్ లో నమోదు చేసినటువంటి అంశాల ఆధారంగా అమలుకు ఈ ప్రభుత్వం ముందుకు రావట్లేదని అన్నారు తక్షణమే పెరిగిన ధర కనుగొనంగా కనీస వేతనాలు చెల్లించాలని 5 జి నెట్వర్క్ తో కొత్త సెల్ ఫోన్లు ఇవ్వాలని గ్రాడ్యుటి జీవోలను మార్పు చేసి ఇవ్వాలి అదే విధంగా అంగన్వాడి వర్కర్ల హెల్పర్ల యూనియన్ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి చర్చల ద్వారా సమస్యలన్నీ పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధికారులు కృషి చేయకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి సిద్ధపడుతున్నామని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అర్బన్ తాసిల్దార్ వారికి ఇచ్చారు. తాసిల్దార్ వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మీరు ఇచ్చినటువంటి వినతి పత్రాన్ని పై అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ కాకినాడ అర్బన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎం విజయ, జి రమణమ్మ, సరోజిని, వసంత, సత్య, వరలక్ష్మి, అపర్ణ, రమాదేవి, రమ, శేషు, శ్రీదేవి, రామలక్ష్మి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు మంచి వాతావరణంలో జరుపుకోవాలి.....

.... రంబాల వెంకటేశ్వరరావు



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ రూరల్ సాగర్ గణపతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 27 జరగబోవు వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా మంచి వాతావరణంలో భక్తి భావంతో పూజలు భజనలు జరుపుకోవాలని సమితి కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ రంబాల వెంకటేశ్వరరావు బొలిశెట్టి వెంకట రామకృష్ణ తదితర ఉత్సవ కమిటీ భక్తులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 6,7, తేదీలలో వినాయక నిమజ్జనం కాకినాడ రూరల్ సూర్యాపేట బీచ్ వద్ద ఘనంగా జరుగుతుందని అందుకు తగ్గ ఏర్పాట్లు అన్నీ కూడా ప్రభుత్వం తరఫున ఉత్సవ కమిటీ తరఫున జరుగుతున్నాయని దీనికి పూర్తి సహాయ సహకారాలు స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ అలాగే ఎంపీలు ఉదయ్ శ్రీనివాస్ సానా సతీష్ కుమార్ అందిస్తున్నారని ప్రభుత్వంతో కలెక్టరేట్లో జెసి రాహుల్ మీనా డిఆర్ఓ ఆర్డీవో తదితర అధికారులతో సమావేశం అయ్యామని వినాయక పందిల్లు నిర్వహించే భక్తులు పూర్తిస్థాయిలో సంప్రదాయబద్ధంగా ఈ పండుగలు నిర్వహిస్తూ వివిధ శాఖల అధికారులు పోలీసు వారి సూచనల మేరకు ఈ సంవత్సరం కేవలం భాజ బదిస్త్రీలు భక్తితో మాత్రమే వినాయక పూజ చేసుకోవాలని రంబాలన్నారు.ఈ కార్యక్రమంలో బొలిశెట్టి వెంకట రామకృష్ణ పెండెం సత్యనారాయణ గుంటముక్కల శ్రీనివాసు నండూరి సత్తిబాబు గోపు వెంకటరమణ గంగాద్రి సుధాకర్ పాలిక శివ మేడిశెట్టి త్రిమూర్తులు తదితర కమిటీ భక్తులు పాల్గొన్నారు

## స్వచ్ఛగ్రామం కోసం విద్యార్థుల పిలుపు..తల్లిదండ్రుల చైతన్యంతోనే పరిశుభ్ర గ్రామం

పాటంశెట్టి సూర్యచంద్ర

ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ గ్రామం సాధన కోసం ప్రతి ఇంటి వద్ద తడిచెత్త, పొడిచెత్తలను వేరు చేసి మన వీధిలోకి వచ్చే పంచాయతీ రిక్షాలకు,ట్రాక్టర్లకు అందించే విధంగా తమ కుటుంబ సభ్యులందరినీ విద్యార్థులు చైతన్య పరచాలని కిర్లంపూడి మండలం తామరాడ హైస్కూల్ సమావేశంలో పాటంశెట్టి సూర్యచంద్ర విద్యార్థులందరినీ కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, పరిసరాలు పరిశుభ్రత పాటించకపోతే తీవ్ర అనారోగ్యాలతో ఆర్థికంగా వెనకపడతామని సూర్యచంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛ గ్రామ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ప్రతి పరీక్షలోనూ దశల వారిగా అభివృద్ధి సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు.చిన్న మార్పుతోనే పెద్ద విజయాలు సాధ్యమని విద్యార్థులను పాటంశెట్టి సూర్యచంద్ర చైతన్యపరిచారు

# విమర్శలతో కాకుండా అభివృద్ధితో ముందుకెళ్లాలి

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

మాజీ మంత్రి తోట నరసింహం పై ఫైర్ అయ్యిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా రాజుపాలెం, రామవరం రోడ్డు వేయించాలని బుధవారం మాజీ మంత్రి, మాజీ ఎంపీ తోట నరసింహం నిరసన తెలియజేయడంపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి నరసింహం గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ రోడ్డును పూర్తి చేయలేదని చాలా స్పష్టంగా తెలియజేసినందుకు ముందుగా ఆయన స్వాగతిస్తున్నారని అన్నారు. గత టిడిపి పాలనలో రింగ్ రోడ్డు, సామర్లకోట గోకవరం రోడ్డు నేను శాంక్షన్ తెచ్చుకుంటే, రాజుపాలెం, రామవరం రోడ్డు 29 కోట్ల రూపాయలు ఆనాటి పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం శాంక్షన్ తెచ్చుకున్నారని ఈ రెండు రోడ్లు నేను పూర్తి చేయించుకున్నానని ఆ రోడ్డుకు టెండర్లు పిలవకపోవడం తర్వాతే ఎన్నికల రావడం ఎన్నికల్లో వైసీపీ గెలుపొందించడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆ రోడ్డుతో పాటు 14 వర్కులు కలిపి కాసులకు కక్కుర్తి పడి గత వైసిపి ప్రభుత్వం టెండర్లు పిలవడంతో ఆ పనులు సబ్ కాంట్రాక్టు ద్వారా డ్రైనేజీలు, కొద్ది దూరం సిమెంట్ రోడ్లు వేసి కాంట్రాక్టర్కు డబ్బులు చెల్లించకపోవడంతో ఆ ఆగిపోయాయని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయనను ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు కాదని ఆయనను ఇన్చార్జిగా సంవత్సరం కాలం కొనసాగించారని అప్పుడు ఈరోజు ప్రభుత్వంతో చెప్పి పూర్తి చేయాలని గుర్తు రాలేదా నరసింహ అని నెహ్రూ అన్నారు. ఈరోజు సంవత్సర కాలంలోనే కోట్లాది రూపాయలతో మల్లిసాల గోకవరం రోడ్డు, రామవరం ఇ ద్రిపాక రోడ్డు ఇలా అనేక రోడ్లు వేయి వేయించటమే



కాకుండా సిమెంట్ రోడ్లు, నాలుగు గ్రామాలకు 3000 ఎకరాలకు మూడున్నర కోట్లతో ఈ నెల 25న జ్యోతుల పాపారావు ఎత్తిపోతల పథకాన్ని కూడా టెండర్లు పిలవడం జరుగుతుందని అన్నారు. ఈనెల 22వ తేదీన ఉమ్మడి జిల్లాలో 42 కోట్లు పనులకు టెండర్లు పిలవగా కాకినాడ జిల్లాకు 32 కోట్లు, అదేవిధంగా నియోజకవర్గంలో 18 కోట్లతో టెండర్లు పిలవడం జరుగుతుందని అన్నారు. రాజుపాలెం, రామవరం రోడ్డుకి తాత్కాలిక మరమ్మతుల కోసం 28 లక్షలు సాంక్షన్ చేయించి పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. గత 15 సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించి సొంత రోడ్డు వేయించుకోకుండా నన్ను విమర్శించడం నీకు తగునా నరసింహ అని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, వాసిరెడ్డి ఏసు దాసు, సత్తి సదాశివరెడ్డి, చింతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూ. ఎన్టీఆర్ అభిమానుల నిరసన



**కాకినాడ సిటీ: విశ్వం వాయిస్ న్యూస్** జూనియర్ ఎన్టీఆర్ ను, కుటుంబ సభ్యులను అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విమర్శించిన అనంతపురం రూరల్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ పై జూ.ఎన్టీఆర్ అభిమానులు గురువారం స్థానిక పద్మప్రియ థియేటర్ ఎదుట నిరసన తెలియజేశారు.ఎమ్మెల్యే ప్రసాద్ పై తెలుగుదేశం పార్టీ అధిష్టానం కఠిన చర్యలు తీసుకోవాలని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా అభిమాన సంఘం అధ్యక్షుడు అసద్, బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, మహిళలను కూడా విమర్శించడం హేయమైన చర్య అన్నారు.బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాలిక శ్రీను, వి.దుర్గ,సతీష్, రాజు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వాయిస్

# ఏఐ..సమస్యనా? పరిష్కారమా?

'చాట్ జీపీటీలో అడిగే ప్రతి ప్రశ్నకు ఒక చుక్క నీరు ఖర్చువుతుంది'.. ఇటీవల ఒక సమావేశంలో ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన మాటలివి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు చాట్ జీపీటీకి 2.5 బిలియన్లు.. అంటే 250 కోట్ల క్వరీస్ వస్తాయి. ఈ లెక్కన తీసు కున్నా.. ప్రతి రోజు లక్షల లీటర్ల నీరు ఒక్క చాట్ జీపీటీ వంటి ఏఐకు అవసరం. అయితే ఇది సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన అతి తక్కువ లెక్క మాత్రమే. దీనికి పది రెట్లు ఎక్కువ నీరు ఖర్చువుతుందని ఒక అంచనా. ఈ ప్రకారం చూసుకున్నా.. ఏఐ వల్ల మనుషుల ఉద్యోగం, ఉపాధి మీద ప్రభావం పడడమే కాదు.. భూమిపై పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతున్నది. గ్లోబల్ వార్మింగ్ కు ఇది కారణమవుతున్నది. అయితే ఏఐ వల్ల నష్టాలను పక్కనపెడితే.. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య, వాతావరణ మార్పుల అంచనా, ఖగోళ పరిశోధన రంగాలు ఏఐ వల్ల దూసుకుపోతున్నాయి. క్యాన్సర్ వంటి రోగాలు పూర్తిస్థాయిలో నయమయ్యేలా సమీప భవిష్యత్తులో వ్యాక్సిన్, మందులు ఏఐ వల్ల సాధ్యమయ్యే అవకాశాలున్నాయి. విద్యారంగంలోనూ సమూల మార్పులు చోటుచేసుకో నున్నాయి. ఈ నేపథ్యంలో అనేకసమస్యలకు, రోగాలకు పరిష్కారమార్గాలు చూపుతున్న ఏఐ.. తన వల్ల ఏర్పడుతున్న పర్యావరణ సమస్యకు కూడా పరిష్కారం వెతికే ప్రయత్నం చేయాలి. ఆయా కంపెనీలు ముందుగా అటువైపు దృష్టిసారించాలి. ఏఐ వెనక ఊహించని విధ్వంసం జరుగుతున్నదని అనేక మంది పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాట్ జీపీటీ (ఓపెన్ ఏఐ), గ్రోక్ (ఎక్స్), జెమినీ (గూగుల్), డీప్ సీక్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్), మెటా, ఎన్‌విడియా, ఇంటెల్, సిస్కో, ఎక్స్ వంటి కంపెనీలు ఏఐని అభివఅద్ధి చేస్తూ వినియోగంలోకి తీసుకువస్తున్నాయి. ఇంకా అనేక కంపెనీలు ఈ రంగంలో తమ సత్తా చాటుకునేందుకు ప్రయత్ని స్తున్నాయి. అయితే ఏఐ కోసం ఇలాంటి కంపెనీలకు డేటా సెంటర్లు అత్యంత ప్రాముఖ్యం కలిగి ఉంటాయి. ఏఐ విస్తృత వినియోగం వల్ల ఈ డేటా సెంటర్లలో ఉండే సర్వర్లు, సూపర్ కంప్యూటర్లు నిరంతరం వేడెక్కుతాయి. వీటిని చల్లబర్చ డానికి ప్రతి రోజు కోట్లలీటర్ల నీరు అవసరమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు ప్రస్తుతం 560 బిలియన్ లీటర్ల నీటిని వినియో గిస్తున్నాయి. సమీప భవిష్యత్తులో ఇది 1200 బిలియన్ లీటర్లకు పెరగవచ్చు. ఒక సాధారణ డేటా సెంటర్ రోజుకు 5 మిలియన్ గ్యాలన్ల నీటిని వాడుతుంది. ఇది 10వేల నుండి 50వేల మంది నివసించే ఒక పట్టణ ప్రజల నీటి వినియోగానికి సమానం. 2027 నాటికి ఏఐ కోసం 6.6 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అవసరమవుతుందని అంచనా. గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు 2022లోనే 580 బిలియన్ గ్యాలన్ల నీటిని వాడాయి. ఈ నేపథ్యంలో ఏఐ కంపెనీలు వినియోగించే డేటా సెంటర్లు ఉన్న అమెరికా, ఐరోపా, సింగపూర్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో నీటి కొరత ఏర్పడుతున్నట్లు తెలుస్తున్నది. ఏఐకి నీటి కేటాయింపులు చేస్తుండడంతో స్థానిక ప్రజల తాగునీరు, వ్యవసాయ అవసరాలకు కేటాయింపులు తగ్గుతున్నా యనే విమర్శలు వస్తున్నాయి. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలు లాంగ్ ఏఐ మోడల్స్ శిక్షణ కోసం వేలకొద్దీ గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్లను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో విపరీత మైన విద్యుత్ ఖర్చువుతుంది. 2023లో యూఎస్ లోని డేటా సెంటర్లు ఆ దేశ వినియోగంలో ఉన్న విద్యుత్ లో 4.4శాతం కరెంట్ ను వాడాయి. 2028 నాటికి ఇది పన్నెండు శాతానికి పెరిగే అవకాశముంది. అయితే ఆ విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించే బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాల వల్ల వందల టన్నుల కర్బన ఉద్గారాలు విడుదలవుతున్నాయి. ఏఐ కోసం వినియోగించే చిప్ ల వల్ల కూడా పర్యావరణానికి హాని ఏర్పడుతున్నది. చిప్‌ల తయారీ కోసం వేల గ్యాలన్ల శుద్ధి చేసిన నీరు అవసరం. అంతేకాకుండా సిలికాన్, బంగారం, ప్లాటినం వంటి ఖనిజాలను భూమి నుంచి వెలికి తీయడానికి భారీగా మైనింగ్ చేయాల్సి ఉంటుంది. దీనికోసం అడవులను నిర్మూ లిస్తున్నారు. భూమి సైతం కోతకు గురవుతున్నది. అంతేకాకుండా పాడైపోయాక ఆ చిప్‌లను పారేస్తుండడం వల్ల పర్యావరణానికి మరింత నష్టం జరుగుతున్నది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# అసమాన కలం యోధుడు




పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయో గించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికిం చిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణ ప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణిం చడంలో నిబద్ధతను, మొండి తనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామా న్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకిత భావం, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాద కుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించ డానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు. కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ధ పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు. 1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.

# నిజాం పాలనలో హిందూ పోలీస్ కమిషనర్

పింగళి వెంకట రామారెడ్డి. నేటి తరానికి చెందిన చాలా మందికి ఎక్కువగా అపరిచితమైన పేరు. భాగ్యనగరం చిత్రపటంపై చెరగని సంతకం ఆయనది. నిజాం ప్రభువుకు విశ్వాస పాత్రులై, హైదరాబాద్ నగరంపై తనదయిన ముద్ర వేసుకుని, ప్రజలకు అనేక రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజా శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా, అంకిత భావంతో సేవచేసి అపారమైన ప్రేమాభి మానలను చూరగొన్న ప్రజాబంధువు ఆయన. నిజాం రాజుల ఏడు తరాల రాజ్య పాలనలో హైదరాబాదు నగర పోలీసు కమీషనర్ (కొత్వాల్) పదవికి నియమితులైన ప్రప్రథమ హిందువుగా చరిత్రలో మిగిలి పోయారాయన. వెంకట రామారెడ్డి (ఆగష్టు 22, 1869 – జనవరి 25, 1953) నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారి. నిజాం ప్రభువు వద్ద తమకు గల పలుకుబడి వల్ల ఎన్నో సంస్థలను స్థాపించారు. ఎన్నింటికో సాయం అందించారు. విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ నెలకొల్పారు. ఆయన1869, ఆగష్టు 22 న వనపర్తి జిల్లా కొత్త కొండ మండలం ఒక చిన్న గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు కేశవరావు, జారమ్మ. ఆయన పుట్టగానే కొద్ది సమయం లోనే తల్లి మరణించగా, తొమ్మిది సంవత్సరాలపాటు రాయణి పేటలో అమ్మమ్మ కిష్టమ్మ చెంత పోషణలో పెరిగారు. చిన్నప్పుడు ఖాస్గీ (ప్రైవేటు) బడిలో భారత, భాగవతాలు చదివారు. తరువాత నాలుగు సంవత్సరాలు వనపర్తి పాఠశాలలో ఉర్దూ, ఫార్సీభాషను చదువు కున్నారు. తరువాత విలియం వాహబ్ దగ్గర కన్నడ, మరాఠీ భాషలు నేర్చుకున్నారు. నజర్ మహమ్మద్ సహాయంతో 1886లో ముదిగ్లు ఠాణాకు అమీను (సబ్ ఇన్‌స్పెక్టర్)గా నియమితులైనారు. తరువాత నిజాం సొంత ఎస్టేటు వ్యవహారాలలో ప్రత్యేక అధికారిగా కొంత కాలం వ్యవహరించారు. నిజాయితీ, సమర్థత, విధుల నిర్వహణలో చాకచక్యం కారణంగా అనతికాలంలో పదోన్నతి లభించింది. మహబూబ్ నగర్, నిజామాబాద్, కరీంనగర్, గుల్బర్గా, అత్రాఫ్ బల్దా (రంగారెడ్డి) జిల్లాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆయన రాజధాని నగరం హైదరాబాద్‌లో నాయెబ్ కొత్వాల్‌గా నియమితులైనారు. అనంతరం కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) అయ్యారు. వేల్సు యువరాజు హైదరాబాదు వచ్చినప్పుడు గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి గుర్తింపు పొందారు. 1933 ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశారు. వెంకట రామారెడ్డి ఎన్నో సంస్థలను పోషించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం వేమనాంధ్ర భాషా నిలయం, బాల సరస్వతి గ్రంథాలయం పురోభివృద్ధికి సహాయం అందించారు. 1946లో జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ



మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో రెడ్డి విద్యార్థి వసతి గృహం నెలకొల్పారు. తెలంగాణలో విద్యావ్యాప్తి లోనూ, రాజకీయ చైతన్యం నింపడం లోనూ రెడ్డి హాస్టల్ కీలక పాత్ర పోషించింది. హాస్టల్‌ను ప్రారంభించేందుకు గద్వాల మహారాణి, వనపర్తి రాజా, పింగళి కోదండరాం రెడ్డి, గోపాలు పేట, దోమకొండ రాజా, జటప్రోలు రాజా తదతరుల నుంచి దాదాపు లక్ష రూపాయల వరకు చందాలు పోగు చేశారు. తొలుత నగరంలో అద్దె ఇంట్లో రెడ్డి హాస్టల్‌ను ప్రారంభించారు. తర్వాత 1918లో ప్రస్తుతం అబిడ్స్‌లో ఉన్న రెడ్డి హాస్టల్ సొంత భవనంలోకి మారింది. మాతృభాష పట్ల జరుగుతున్న నిరాదరణను చూడలేక, 26 మే 1943 బుధవారం రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో నాటి ప్రముఖ పండితులు, భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశం నిర్వహించిన ఫలితంగా తెలుగు భాషా సంస్కృతుల ప్రచారం ప్రధాన లక్ష్యంగా ఒక సంస్థను స్థాపించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సంస్థకు 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు' అని పేరు పెట్టారు. పరిషత్తు ద్వితీయ మహాసభ ఓరుగల్లులో 1944 డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వైభవంగా జరగగా, ఉదయ రాజు రాజేశ్వరరావు ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు కాగా, కాళోజీ నారాయణరావు కార్యదర్శిగా, మహాసభను రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. 1946 మార్చి 15, 16, 17 తేదీల్లో తృతీయ మహాసభలు జరిగాయి. లోకనంది శంకరనారాయణ రావు సభలకు అధ్యక్షత వహించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సభలను ప్రారంభించారు. నారాయణ గూడ ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర విద్యాలయ కార్యవర్గానికి మరణించే వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1926లో "గోలకొండ పత్రిక" స్థాపనకు ముఖ్య కారకులయ్యారు. ఆ కాలంలో ఆయన వలన సహాయం పొందని తెలుగు సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. హరిజనోద్ధరణకు ఏర్పడిన సంఘాలకు, అనాథ బాలల ఆశ్రమాలు, కుష్టు నివారణ సంఘం జంతు హింసా నివారణ సమితి వంటి సంస్థలతో పనిచేసి, వాటికి ఉదారంగా ధన సహాయం చేశారు. ఈ క్రమంలోనే 1933లో రెడ్డి బాలికల హాస్టల్ (నారాయణ గూడ), 1954లో రెడ్డి మహిళా కళాశాల (నారాయణగూడ) లను ప్రారంభించారు. పింగళి సేవలకు గుర్తింపుగా నిజాం రాజు జన్మదినోత్సవం సందర్భంగా 1921లో "రాజా బహద్దూర్" అనే గౌరవం ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం 1931లో ఆయనకు "ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" గౌరవం ప్రదానం చేశారు. వెంకట రామారెడ్డి కాంస్య విగ్రహం హైదరాబాదులో నారాయణగూడ చౌరస్తాలో ప్రతిష్ఠించారు. వెంకట రామారెడ్డి పేరుతో హైదరాబాద్‌లో ఒక మహిళా కళాశాల స్థాపితమైంది. ఆయన పేరు మీద ట్రస్టును ఏర్పాటుచేసి, ఆ ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి అవార్డును అందజేస్తున్నారు. పద్నాలుగు సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి, గ్రామీణ విద్యార్థుల చదువు కోసం రెడ్డి హాస్టల్ స్థాపించి, ఎందరో తెలుగువారు వెలుగులోకి రావడానికి కారకుడైన మహానుభావుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి జనవరి 25 తేదీన 1953 సంవత్సరంలో పరమ పదించారు. లోయర్ ట్యాంక్ బండ్ లోని దోమలగుడ ప్రాంతంలో ఆయన సమాధి ఉంది.

## పింఛన్ల నిలిపివేతపై విరుచుకుపడ్డ ఎమ్మెల్సీ బొమ్మి



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్,:** కూటమి ప్రభుత్వం దివ్యాంగు ల పింఛన్లు రీ సర్వే పేరుతో సుమారుగా నాలుగు లక్షల పింఛన్లు నిలిపివేయటం చాలా దారుణమైన నిర్ణయమని వెంటనే అందరి పెన్షన్లు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలుగా తీసుకుంటున్న వికలాంగుల పింఛన్లు ఇప్పుడూ రీ సర్వే పేరుతో సదరం ద్వారా వికలాంగ శాతం 40 శాతం లోపు వేయించి తద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా నాలుగు లక్షల మంది పింఛన్లు నిలిపివేయటం మానవతకే సిగ్గుచేటని, మనసున్న ప్రభుత్వం, మంచి ప్రభుత్వం అని చెప్పుకొని ఈ ప్రభుత్వం, ఇటువంటి హేయమైన చర్య వికలాంగుల పట్ల చూపించడం అత్యంత దారుణమని, గత ప్రభుత్వం పింఛన్లు ప్రతి సంవత్సరం పెంచుకుంటూ పోతే ఈ ప్రభుత్వంలో పింఛన్లు ప్రతి సంవత్సరం తగ్గించుకుంటూ పోతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క వికలాంగుడికి పింఛన్ ఆసరాగా ఉపయోగపడుతుందని, వారి జీవనోపాధిని, మనోధైర్యాన్ని దెబ్బతినేలా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చాలా బాధాకరమని తెలియజేశారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని అందరికీ పింఛన్లు పునరుద్ధరణ చేయాలని లేకపోతే వైఎస్ఆర్సిపి పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన డిమాండ్ చేశారు.

## వృత్తి నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు

సర్టిఫికెట్లు అందజేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-**మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇస్తున్నామని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు.మహిళలకు స్వయం ఉపాధి,ఆర్థిక పరిపుష్టి కల్పించే లక్ష్యంతో రామచంద్రపురం విఎస్ఎం కళాశాలలో నాలుగు రోజులపాటు ఏర్పాటు చేసిన ఉచిత గృహపకరణాల తయారీ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ ఆలోచనల్లో అడుగులు వేస్తూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయాలని కృషి చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత కోసం సీఎం చంద్రబాబు నాయుడు వినూత్న పథకాలు అమలు చేస్తున్నారని,ఆయన ఆశయం మేరకు మహిళలకు పలువృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి ఉపాధికి ఊతం ఇస్తున్నామన్నారు. ఇప్పటికే కుట్టు మిషన్ల శిక్షణ, బ్యూటీషియన్ కోర్సు,ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగుల తయారీ తదితర వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చామన్నారు. అపార అనుభవం ఉన్న శిక్షకులను తీసుకొచ్చి కోర్సు అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తున్నామన్నారు. గృహ సంబంధ ఉత్పత్తుల తయారీ శిక్షణ తీసుకున్న 35 మంది మహిళలకు వాసంశెట్టి సత్యం,శిక్షణా నిపుణురాలు ప్రియాజైన్ (బెంగుళూరు) చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామన్నారు.ఈ సందర్భంగా శిక్షణ తీసుకున్న మహిళలు మాట్లాడుతూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సబ్బులు, షాంపూలు లోషన్లు,టూత్ పేస్టులు,లిప్ బామ్ ల తయారీ ఉచిత శిక్షణ తమ జీవనాధారానికి ఉపయుక్తంగా ఉంటుందని మంత్రి సుభాష్ కు, ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ మేర్నిడి వెంకటేశ్వరరావు అకాల మరణం

ఆత్మకు శాంతి చేకూరాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నివాళులు అర్పించిన చిర్ల జగ్గిరెడ్డి



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం మండలం జెడ్పీటీసీ మేర్నిడి వెంకటేశ్వరరావు అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. అయితే అయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వైసీపీ పార్టీ శ్రేణులు.వెంకటేశ్వరరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన చిర్ల జగ్గారెడ్డి.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు మరియు రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్,ఎంపీపీ అంబటి భవాని,కన్వీనర్ పోలినాటి ప్రసాద్,జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి,రాష్ట్ర మాజీ ఐ.డి.సి.డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, గంగవరం మండలం ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు,గంగవరం మండలం కన్వీనర్ పెట్టా శ్రీనివాస్,గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు, అనుబంధ విభాగ అధ్యక్షులు,అధికార ప్రతినిధులు,నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు కలిసి ఆయనకు నివాళులు అర్పించారు.

## దివ్యాంగుల పొట్ట కొడుతున్న కూటమి ప్రభుత్వం....

# లబోదిబోమంటున్న దివ్యాంగులు

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం ఓడలరేవు గ్రామానికి చెందిన చిలకలపూడి మూల స్వామి, అంకాని నరసింహ స్వామి, అంకాని వీర వేణి, మట్టా వీర వెంకట దుర్గా ప్రసాద్ అనే నలుగురు దివ్యాంగులకు పింఛన్ తీసేయడం పై పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు. బుధవారం సచివాలయానికి వచ్చిన దివ్యాంగులను అడగగా మాకు నెలకు 6వేలు పింఛన్ వచ్చేదని ఆ పింఛన్ తోనే మా కుటుంబాలను పోషించుకుంటాం అని ఇప్పుడు పింఛన్ తీసేసారు అని అంటున్నారు అలా అయితే మమల్ని చూసే దిక్కు ఎవరని దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేసారు. దివ్యాంగులు మాట్లాడుతూ మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి రమ్మన్నారని అక్కడకి వెళ్ళాం అని మళ్ళీ సచివాలయం వద్దకు వెళ్ళండి అని అన్నారు అందుకే ఇక్కడకి వచ్చాం అని దయచేసి మాకు ఇచ్చి పింఛన్ మాకు ఇప్పించాలని దివ్యాంగులు డిమాండ్ చేశారు.పింఛన్ కోసం గతం లో ఎప్పుడూ ఇలా ఇబ్బంది పడలేదని దివ్యాంగులు తమ బాధను వెళ్లగక్కారు. ఈ విషయం పై సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ నీ వివరణ కోరగా ప్రభుత్వం మాకు పంపిన ఉత్తర్వులు పరంగా అసెస్మెంట్ జరుగుతుందని ఇప్పుడూ ఈ నలుగురు మరలా డాక్టర్ సర్టిఫికెట్ కి వెళ్ళవలసి ఉంటాదని ,అవన్నీ వివరాలు వారి ఇంటి వద్దకే వెళ్ళి తెలియజేస్తామని, మా పరంగా ఏమి చేయాలో అన్ని కంప్లీట్ చేసి ఉన్నత అధికారుల దృష్టికి పంపిస్తామని ఆమె తెలిపారు. కూటమి



ప్రభుత్వం ఒక పక్క పెన్షన్లు పెంచి, మరో పక్క పింఛన్ తొలగించి దివ్యాంగుల కుటుంబాలను రోడ్డు న పడేసి ఇబ్బంది పెడుతుందని , 2010 లో జారి చేసిన వైకల్య ధృవీకరణ పత్రాల్లో ఉన్న వైకల్య శాతాన్ని తగ్గించడం సమంజసం గా లేదని , రాష్ట్ర వ్యాప్తం గా కూడా దివ్యాంగులు ఉద్యమం చేస్తున్నారని దివ్యాంగులు అందరికీ న్యాయం జరగాలని పలువురు నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

# నేడు మండపేటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మండపేట... విశ్వం వాయిస్ న్యూస్...** ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలనే ప్రయత్నంలో సబ్ స్టేషన్ మరమ్మతులు తప్పనిసరి కావడంతో మండపేటలో కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందనీ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రత్నాలరావు తెలిపారు. ఈ రోజు 22 శుక్రవారం ఉదయం గం.8:00 ని.ల నుండి మధ్యాహ్నం గం.01:00 ని.ల వరకు సరఫరా నిలిపివేస్తారని తెలియచేస్తూ ఏడిద రోడ్డు లో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న సబ్ స్టేషన్ లో ఉన్న విద్యుత్ లైన్ ల మరమత్తులు, చెట్టు కొమ్మలు తొలగించే కారణంగా విద్యుత్ నిలుపుదల చేస్తామన్నారు. బైపాస్ రోడ్డు, ఏడిద రోడ్డు, రాజీవ్ గృహకల్పకాలని, సంఘం కాలనీ, విజయలక్ష్మినగర్, మెహర్ ఆశ్రమం, సత్య శ్రీ రోడ్డు, మెయిన్ రోడ్డు, బస్ స్టాండ్ రోడ్డు, తర్వాణి పేట, సెంటెన్స్ స్కూల్ వద్ద, పెద్ద కాలువ వంతెన, వీరభద్రపురం, బ్యాంకు కాలని, శ్రీ లక్ష్మి నగర్ లలో విద్యుత్ సరఫరా ఉండదని అంతేకాకుండా గం.8:00 ని.ల నుండి మధ్యాహ్నం గం.02:00 ని.ల వరకు ఏడిద గ్రామం, ఏడిద సావరం, ఏడిద సీతనగరం లలో కూడా విద్యుత్ సరఫరా నిలుపుదల



చేస్తున్నట్లు గం.7:00 ని.ల నుండి మధ్యాహ్నం గం.01:00 ని.ల వరకు కేశవరం, ద్వారపూడి, వేములపల్లి మరియు జెడ్-మేడపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగునని రామచంద్రపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రత్నాలరావు తెలిపారు.

# పెన్షన్ల కోతతో అవ్వా తాతల, దివ్యాంగుల ప్రాణాలు తీస్తున్న కూటమి సర్కార్

ఇదే బాబు సంక్షేమమా? -...

అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ.



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అవ్వా తాతలను పెద్ద కొడుకు లాగా ఆదుకుంటాం, నాలుగు వేల పెన్షన్ ఇస్తాం! దివ్యాంగులకు అండగా నిలబడతాం, అంటూ ఊదరకొట్టి ఇప్పుడు కూటమి సర్కార్ వాళ్లకు దారుణమైన పరిస్థితులు కల్పిస్తోందని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ తీవ్రంగా విమర్శించారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎన్నడూ చూడని విధంగా అర్హులైన పెన్షన్ దారులకు మానవీయ దృష్టికోణంలో చూసి వారిని గుర్తించి ప్రతీ నెల 66.34 లక్షల మందికి నిరాటంకంగా పెన్షన్ అందజేయగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అందులోంచి 4 లక్షల మందిని తొలగించి వారి ఉసురు తీస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వైయస్ఆర్సీపీ ప్రభుత్వం 8.20 లక్షల మంది దివ్యాంగులకు పెన్షన్లను ఇవ్వగా, ఇప్పుడు చంద్రబాబు వారికి కూడా అన్యాయం చేసేందుకు సిద్ధం అయ్యారని చింతా అనురాధ పేర్కొన్నారు. పెన్షన్ల తగ్గింపులో భాగంగా మళ్లీ వికలత్వ పరీక్షలు నిర్వహించి వైకల్య శాతం తగ్గించి ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో లబ్ధిదారుల్లో గుబులు మొదలైందని, కొందరికి వచ్చే నెల నుంచి పెన్షన్ రాదని తెలుసుకుని వారు చాలా బాధ పడుతున్నట్లు అనురాధ వివరించారు.ఎన్నికలకు ముందు దివ్యాంగులకు పెన్షన్ రూ. 6 వేలు, ఇంట్లో మంచం మీద ఉన్న వాళ్లకు రూ. 15 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 10 వేలు అంటూ ఊరించి ఇప్పుడు వారిని మోసం చేయడం సరైంది కాదని, వెంటనే ఈ చర్యలను ఆపి, ప్రభుత్వం అర్హులైన పెన్షన్ దారులను పూర్తిగా ఆదుకోవాలని అనురాధ కూటమి ప్రభుత్వాన్ని డిమాండు చేసారు.

# అంగన్వాడీలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి





గ్రాడ్యుటి జిఓ మార్పులు చేయాలి

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** ఆల్ ఇండియా పిలుపులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలంలో అంగన్వాడీలు బ్లాక్ సారీస్ తో ర్యాలి చేశారు.అనంతరం మానవహారం చేసి అక్కడ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం,అంగనవాడి జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడి లకు వేతనాలు పెంచలేదని మన రాష్ట్రంలో 20019 నుండి రాష్ట్రం లో కూడ పెంచలేదు.ఈ కాలంలో పని భారం పెరిగింది.42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జులైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారు.అయినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదు. అంగన్వాడి సెంటరు నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదు. పోషణ ట్రాకర్,బాల సంజీవని యాప్స్ అమలకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదు.ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో నెట్ సమస్య తీవ్రంగా ఉంది.కానీ అధికారులు లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్ ఓటిపి,ఎఫ్ ఆర్ ఎస్,ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరుకులు అన్నీ ఒకసారి గా రావడం లేదు.నెట్ సిగ్నల్ లేకపోవడం సర్వర్లు పనిచేయకపోవడం వలన లబ్ధిదారులందరూ ఇబ్బంది పడుతున్నారు. కావున అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి.అన్ని యాప్లను కలిపి ఒక యాప్ గా మార్పు చేయాలని,ఎఫ్ఆర్ఎస్ మరియు ఇన్,అవుట్ రద్దు చేయాలన్నారు.అలానే సెంటర్ నిర్వహణకు ట్యాబ్ లు ఇవ్వాలని,5 జి నెట్వర్క్ ఇవ్వాలని, ప్రధానమంత్రి మాతృ వందనం పథకం కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదని తెలిపారు.గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని హెల్పర్స్ ప్రమోషన్లకు గైడెన్స్ రూపొందించాలని డిమాండ్ చేసారు.వెంటనే అంగన్వాడి యూనియన్స్ తో చర్చలు జరిపి, ఫేస్ యాప్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్తిబాబు, అంగన్వాడి నాయకులు విజయలక్ష్మి కె.జహర, దుర్గ,సూర్య కుమారి చంద్రకళ,లక్ష్మీ రత్న, పద్మ,మరియు అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ పాల్గొన్నారు.

## గోదావరి నది తీర ప్రాంత గ్రామస్తులు అప్రమ త్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** గోదావరి నది పరివాహక ప్రాంతం నుండి ఉధృతంగా వస్తున్న వరద దృష్ట్యా గోదావరి నది తీర ప్రాంత గ్రామస్తులు అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. గురు వారం స్థానిక మండల పరిధిలోని అప్పనపల్లి కాజు వే వద్ద వరద ఉధృతి పరిస్థితులను ఆయన స్వ యంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని కావున తీరప్రాంత ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉంటూ వాతావరణ, స్థానిక అధికారుల హెచ్చరి కలకు అనుగుణంగా సుర క్షిత ప్రాంతాలకు చేరుకో వాలన్నారు. అధికారులు వరద హెచ్చరికలకు అనుగుణం గా తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. వరద ఉధృతి పెరిగినట్ల యితే కొన్ని ప్రాంతాలలో రహదారులు నీటిలో మునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. తీర ప్రాంత వాసులు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావాలే తప్ప అనవసరంగా సంచరిం చరాదని ఆయన సూచిం చారు. ముంపు బాధితుల తరలింపు పునరావాస కేంద్రాల నిర్వహణపై అధి కారులు దృష్టి పెట్టాలన్నారు. వరద ప్రమాద హెచ్చ రికలకు అనుగుణంగా ఏ యే గ్రామాలు ముంపు బారిన %శ్రీ%పడతాయో ఆయా గ్రామాలలో ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సునీల్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డి ఎల్ డి ఓ వేణుగోపాల్ ఇన్చార్జ్ ఎంపీడీవో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రిప్రగడ వారి సత్రం చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన గొర్తి పవన్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం నియోజకవర్గ%శీ% మంత్రిప్రగడ వారి సత్రం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గొర్తి పవన్ (జనసేన పార్టీ) ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ కార్యదర్శి మహాదశ నాగేశ్వరరావు, మునిసిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను,నల్లా చిట్టి , పిండి రాజా కానిపూడి రమేష్, కలవకోలను సతీష్ కొత్తూరి వంశీ తదితరులు.

## దివ్యాంగులను ఆదుకోండి పింఛన్లు తొలగించి అనాధలను చేయకండి

ఒంటెద్దు వెంకన్నయుడు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** దివ్యాంగులను ఆదుకోండి పింఛన్లు తొలగించి అనాధలను చేయకండి వంటెద్దు వెంకన్నాయుడు, వై ఎస్ ఆర్ సి పి నాయకులు (మాజీ గౌరవ అధ్యక్షులు కోనసీమ దివ్యాంగుల సంఘం) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలోని దివ్యాంగులను అనేక ఇబ్బందులకు గురి చేసి రోడ్లపాలు చేస్తున్నది. దివ్యాంగుల పింఛన్లు పెంచామని చెప్పి అనర్హత పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా పింఛన్లు తొలగించి దివ్యాంగుల కుటుంబాలను రోడ్డున పడేసింది. ధ్రువీకరణ పత్రాల తనిఖీ పేరు చెప్పి దివ్యాం గులను ఆసుపత్రుల చుట్టూ తిప్పి వికలత్వ శాతాన్ని తగ్గించాలని ప్రయత్నం చేస్తున్నది. పుట్టుకతోనే వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగుల వైకల్య శాతం తగ్గించింది. అనేకమంది దివ్యాంగుల ఇస్తున్న 15 వేల రూపాయల పెన్షన్ తొలగించింది. భార్య భర్తలు దివ్యాంగులు అయినా కూడా ఒకరికి మాత్రమే పింఛన్ ఉంచి రెండో వారికి తొలగించింది. దివ్యాంగుల పట్ల ప్రస్తుత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. గతంలో ఉన్న వైకల్య శాతాన్ని యధావిధిగా కొనసాగించాలి. దివ్యాంగుల పై వేధింపులు ఆపాలి. గత ప్రభుత్వ హయాంలో దివ్యాంగుల పింఛన్ ఒక్కటి కూడా తొలగించలేదు. దివ్యాంగులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం. అండగా నిలుస్తాం. పింఛన్లు పునరుద్ధన జరిగే వరకు పోరాడుతాం. అమలాపురం మున్సిపాలిటీలో మెండి గంగాభవాని అనే దివ్యాంగురాలు 15 వేల రూపాయలు పింఛను అందుకొని దాన్ని మరల తగ్గించి ఇస్తున్న తరుణంలో అనారోగ్య పరిస్తితులలో ఆర్థిక పరిస్థితికి కృంగిపోయి మరణించింది.ఇటువంటి దివ్యాంగులు ఎంతోమంది ఉన్నారు. దివ్యాంగుల పట్ల ప్రభుత్వ చర్యలను మేము ఖండిస్తున్నాము.అంటూ ఒంటెద్దు వెంకన్నయుడు మాట్లాడారు




# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై యువత పోరాడాలి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరిగే ఎంపీటీసీ జడ్పీటీసీ, పంచాయతీ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేస్తారని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక మీడియా ప్రకటనను విడుదల చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజల సమస్యలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు సక్రమంగా స్పందించడం లేదని, కేవలం ఆధిపత్య రాజకీయం చేస్తూ విలువైన సమయాన్ని. ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ, మున్సిపల్ శాఖలు భ్రష్టు పట్టాయని, ఐనప్పటికీ ప్రభుత్వం పట్టించు కోవటం లేదన్నారు. గ్రామీణ రహదారులు, తాగునీరు, సంపూర్ణ పారిశుధ్యం, విద్యుత్. గ్రామీణ వైద్యం. శిశు, మహిళా సంక్షేమ విభాగాలు సక్రమంగా పని చేయటం లేదన్నారు. ఇంటి పన్నులు, నీటి పన్నులు, విద్యుత్ చార్జీలపై ప్రజలు మోయలేని భారం మోపి దారుణంగా వసూలు చేస్తూ పాలకులు దోచుకుంటూ ఉన్నారని కృష్ణస్వరూప్ ఆందోళన వ్యక్తం చేసారు. రాజ్యాంగ బద్దంగా పంచాయతీ రాజ్ కు కేంద్రం విడుదల చేస్తున్న వేల కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తున్నదని, పంచాయతీలకు ద్రోహం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేసారు. గ్రామీణ పరిశ్రమలను ఏర్పాటు చేయడం లేదని, వివిధ కుల వృత్తి కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కార్యాచరణ అమలు చేయడం లేదని, గ్రామీణ రైతుల వ్యవసాయం, సాగు నీటిని సక్రమంగా పంపిణీ చేయటం లేదని, చెక్ డాం లు నిర్మించటం లేదని, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి చూపటం లేదని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయటం లేదని, ఈ పథకం నిధులను ఎమ్మెల్యేల సహకారంతో మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తు అధికారులు దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. మహిళా డ్వాక్రా సంఘాలు పొదుపు చేసుకున్న సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి, ఇతర ఖర్చులు, జెల్సాలకు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ, మున్సిపల్ పాఠశాలల నిర్వహణ ఏడాది కాలంగా నిర్లక్ష్యం చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా, సంస్థలకు ప్రభుత్వం అండదండలు అందిస్తున్నారని, చాలా గ్రామాల్లో గ్రంథాలయాలు లేవన్నారు. స్థానిక సంస్థల వార్షిక బడ్జెట్ పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టటం లేదని.. పంచాయతీ ఆధ్వర్యంలో ఉండే గ్రామ కంట భూములు.. చెరువులు అధికార పార్టీ రాజకీయ నాయకులు కబ్జా చేసారని, ప్రభుత్వ, సీలింగ్ భూములు, చెరువుల గర్భం భూములు సైతం ఇప్పటికే దురాక్రమణకు గురయ్యాయని తెలిపారు. వీటిపై స్పందించకుండా అణగిమణిగి ఉండటానికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, వారి అధికారాలు విధులను నిర్వీర్యం చేసారని, స్థానిక సంస్థల పాలన జరగకుండా నేటి రాష్ట్ర పాలకులు పంచాయతీ వ్యవస్థను శిధిలావస్థకు తీసికొని వచ్చారు అన్నారు. ఇలాంటి దయనీయ పరిస్థితుల్లో గ్రామీణ యువత స్పందించాలని గ్రామీణ స్థాయి నుండే నాయకత్వ అవకాశాలను కల్పించడానికి, నాయకత్వ లక్షణాలను పెంపోందించడానికి దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ అవకాశాలను కల్పిస్తున్నామని, ఇందులో భాగంగా పార్టీ స్థానిక పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల సమరంలో దిగుతున్నామని తెలిపారు.కులాలకు అతీతంగా ఎస్సి. ఎస్టీ. బీసీ. ఇతర సామాజిక వర్గాల్లోని మైనార్టీలకు పార్టీ తరుపున టికెట్లు ఇస్తామని కృష్ణ స్వరూప్ తెలిపారు. ఈ విషయంపై ఆశక్తి గల అభ్యర్థులు ప్రధానంగా యువతీ, యువకులు సిద్దం కావాలని, పార్టీ ప్రాంతీయ కార్యాలయం (ఫోన్ 9849065632) లో సంప్రదించాలని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపును ఇచ్చారు.

## .....తీర ప్రాంతంలో పోర్ట్ లకు రైల్వే లైన్ల అనుసంధానం మరింత పెంచుతాం...

### .....ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్ర రైల్వేశాఖా మంత్రి లిఖిత పూర్వక సమాధానం....



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతం వెంబడి ఉన్న ప్రధాన పోర్టులకు రైల్వే లైన్ల అనుసంధానాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏపీలో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, పోర్టులకు రైల్వేలైన్ కనెక్టివిటీ పెంపు పై గురువారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తీర ప్రాంతంలో రైల్వే లైన్ అనుసంధానం మరింత పెంచేందుకు ఇప్పటికే కోటిపల్లి-నరసాపురం ల మధ్య రూ. 2,120 కోట్లతో కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టగా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అలాగే ఏపీ లో తీర ప్రాంతంలో రైల్వే లైన్ అనుసంధాన్ని మరింత పెంచేందుకు ఆరు కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుల సంబంధించిన డిపిఆర్ లను ఆమోదించడం జరిగిందని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో రైల్వే ప్రాజెక్టుల బడ్జెట్ ను దశాలవారీగా పెంచుతున్నామని, 2025-26 లో రూ. 9, 417 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.

# ఎన్టీఆర్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి బహిరంగ క్షమాపణ చెప్పాలి






### లేకుంటే చలో అనంతపురంతో ఇంటిని ముట్టడిస్తాం
### దగ్గుబాటికి శ్రద్దాంజలి ఘటించిన ఎన్టీఆర్ అభిమానులు
### దగ్గుబాటి దిష్టి బొమ్మ దగ్ధం చేసి కాళ్ళతో తొక్కారు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిసి నటించిన 'వార్ 2' సినిమా ఆగస్టు 14 న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదలై రెండు తెలుగు రాష్ట్రాలు మినహా ప్రపంచ వ్యాప్తంగా మొదటి రోజే రూ. 58 కోట్లను వసూలవ్వగా సినిమా ప్రమోషన్ అభ్యర్థనపై జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు ధనుంజయ రెడ్డితో ఫోన్ సంభాషణల్లో అనంతపురం పట్టణ నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ చేసిన పరుష పదజాల దూషణలపై తెలుగు రాష్ట్రాల్లోని ఎన్టీఆర్ అభిమానులు, సంఘాలూ మండిపడ్డారు. ఈ కోవలోనే తూర్పు గోదావరి జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమాన సంఘం సభ్యులు కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శంఖవరం మండలం సీతయ్యమ్మపేటలోని యాదవ సామాజికవర్గం కల్యాణ మండపంలో గురువారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. ఎన్టీఆర్ కు ఎమ్మెల్యే భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే పెద్ద ఎత్తున చలో అనంతపురం కార్యక్రమాన్ని చేపట్టి ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని మీడియా ద్వారా హెచ్చరించారు. నందమూరి తారకరామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించి నప్పటి నుంచి తాము కూడా అదే పార్టీలోనే ఉంటూ వస్తున్నామని, కార్యకర్తలుగా పార్టీ గెలుపునకు, అభిమానులుగా జూనియర్ ఎన్టీఆర్ సినిమాలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తూ వస్తూన్నామని, తెలుగు దేశం పార్టీ అభిమాని అయిన ఎన్టీఆర్ సినిమా ప్రమోషన్ అభ్యర్థన విషయంమై తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి కూడా దగ్గుపాటి వ్యతిరేకంగా మాట్లాడటం, అందునా తీవ్ర అభ్యంతర కరమైన పదజాలంతో దూషించడం చాలా తీవ్రమైన విషయమని వారు ముక్త కంఠంతో ఖండించారు. ఈ తరహా నోరు పారేసుకున్న వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండడానికి అనర్హుడనీ, తనంత తానుగా పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆయన్ని పార్టీయే తొలగించాలని కోరారు. ఎన్టీఆర్ సినిమా ప్రమోషన్ గురించి నోటికొచ్చినట్టు అనుచితంగా మాట్లాడిన నీకు స్థానికంగా రాజకీయంగా ఏమైనా ఉంటే అక్కడే తేల్చుకోవాలే తప్ప రాజకీయాలు ప్రమేయం లేని ఎన్టీఆర్ గురించి, వారి అమ్మ గురించి అసభ్యంగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. అనంతరం దగ్గుపాటి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అయ్యయ్యో దగ్గుపాటీ.... బ్రతికి ఉండగానే నీకు నిండు నూరేళ్ళూ నిండిపోయాయా అంటూ మొసలి కన్నీరు కార్చారు. అలాగే ఆయన దిష్టి బొమ్మను తగులబెట్టి కాళ్ళతో తొక్కి తమ అసంతృప్తి, నిరసనలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు న్యాయం చేయలేని పదవి నాకొద్దు

### .....టీడీపీ కో- ఆర్డినేటర్ పదవికి మాత్రమే "పిల్లి" రాజీనామా...
### ....సత్తిబాబు, బాబీ, నానాజీలపై విసుర్లు...





**కాకినాడరూరల్:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ రూరల్లో తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ విఫలమైందని జనసేనకు చెందిన ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పథకాలలో తెలుగుదేశం పార్టీకి ఇవ్వవలసిన 50శాతం వాటాను ఇవ్వకుండా చేస్తున్నారని దానివల్ల కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నాననే మనస్థాపనతో టీడీపీ ఇచ్చిన కో- ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి భర్త, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. కాకినాడ రూరల్ వలసపాకలలోని తన నివాసంలో గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి మాట్లాడుతూ కాకినాడ రూరల్లో తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ విఫలమైందని, ఎన్నికల ప్రచారంలో తిరిగేటప్పుడు ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూటమి ప్రభుత్వంలో కాకినాడ రూరల్ గాను తెలుగుదేశం పార్టీకి 50 శాతం, జనసేనకు 50 శాతం అనే సిద్ధాంతంతో తెలుగుదేశం కార్యకర్తలు అందరూ జనసేన జెండా మోసి అభ్యర్థిని గెలిపించుకున్నామన్నారు. కానీ గడిచిన 14 నెలలలో గెలిచిన ఎమ్మెల్యే నానాజీ కనీసం తమ వంక కూడా చూడకపోగా టీడీపీ కార్యకర్తలను, నాయకులను కానీ పట్టించుకునే పరిస్థితి కూడా లేదని పిల్లి ఆవేదన వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నానే బాధతో రూరల్ కో- ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ అబ్జర్వర్గా నియమించిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఏకపక్ష నిర్ణయాలతో గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని కోకో ఆర్డినేటర్గా ఉన్న కటకంశెట్టి సత్య ప్రభాకర్ (బాబీ) రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో విభేదాలు తీసుకొచ్చి తనను రాజకీయంగా ఎదగడానికి లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. తప్పుడు రాజకీయాలను నిలువరించవలసిన స్థానంలో ఉన్న అబ్జర్వర్ కుడిపూడి గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్నారని పిల్లి ఆరోపించారు. తాను 40 ఏళ్ల క్రితం పార్టీలో చేరానని నేటికీ అదే పార్టీలో ఉన్నానని చెప్పారు. తాను చనిపోయిన తర్వాత కూడా టీడీపీ జెండా తనపై కప్పి స్మశానానికి తీసుకెళ్లడమే తన చివరి కోరికని ఆవేదన వ్యక్తం చేశారు. రూరల్ నియోజవర్గంలో పార్టీలో ఉన్నా కార్యకర్తలకు న్యాయం చేయలేకపోతున్నాన్న బాధ తనను వేధిస్తుందని వెల్లడించారు. అనేకమార్లు ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి పెద్దల వద్దకు తీసుకువెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం రాను రాను కార్యకర్తల వద్ద తాను చులకన అయ్యే పరిస్థితి కనపడుతుందని అందువల్లనే తాను తన పదవికి రాజీనామా చేసి కేవలం కార్యకర్తగా కొనసాగుతానని పిల్లి స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదేశించిన కార్యక్రమాలను అయినా తన శక్తివంచన లేకుండా చేస్తానని పిల్లి తెలిపారు.

**పిల్లి సేవలు అధిష్టానానికి తెలుసు.**
**మాజీ ఎమ్మెల్యే వర్మ**

కూటమి ప్రభుత్వంలో చిన్న చిన్న మనస్పర్థలు సహజంగా వస్తాయని వాటిని కుటుంబం పరంగా తాము చక్కదించుకుంటామని పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎస్విఎస్ఎన్ వర్మ తెలిపారు. పిల్లి సత్యనారాయణమూర్తి పార్టీ పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన స్వగృహానికి వర్మ చేరుకున్నారు. సుదీర్ఘ సమయం పిల్లితో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని కొన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న మనస్పర్థలు పార్టీ శ్రేణులు వద్ద వస్తున్నాయని వీటన్నిటిని అధిష్టానం పరిష్కరిస్తుందని వర్మ తెలిపారు. అదేవిధంగా పిల్లి ఇప్పటివరకు పార్టీకి చేసిన సేవలు ఎన లేనివని ఎట్టి పరిస్థితుల్లోనూ సత్తిబాబును వదులుకునే పరిస్థితి పార్టీకి లేదని చెప్పారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి మంత్రి పి నారాయణ సూచన మేరకు తాను పిల్లి దంపతులతో సుదీర్ఘంగా మాట్లాడానని ఒక వారం రోజుల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు వీరితో చర్చిస్తారన్నారు. ఇది కేవలం కుటుంబంలో వచ్చిన చిన్న మనస్పర్థగా మాత్రమే చూడాలని వర్మ అన్నారు.

## మెగాస్టార్ చిరు జన్మదిన సందర్భంగా రక్తదానం...



**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి 70వ జన్మదినం పురస్కరించుకుని గురువారం స్థానిక కల్పన సెంటర్ రోటరీ బ్లడ్ బ్యాంకులో అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ప్రోత్సాహంతో కాకినాడ సిటీ వైడ్ చిరంజీవి, పవన్ కళ్యాణ్ రామ్ చరణ్, అకిరా నందన్ ఫ్యాన్స్ అధ్యక్షులు చింతకాయల చిన్ని ఆధ్వర్యంలో 36వ మెగా రక్త దాన శిబిర%శీ% ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులు టీడీపీ నేత అమన్ జైన్, జనసేన నేత నల్ల%శీ% శ్రీనులు మాట్లాడుతూ సిటీ ప్రెసిడెంట్ చిన్ని 25 సంవత్సరాలుగా 36 బ్లడ్ క్యాంపులు అనేక సేవ కార్యక్రమాలు చేయడం ఆనందకరమన్నారు. సిటీ ప్రెసిడెంట్ చిన్ని మాట్లాడుతూ రక్త దానం ద్వారా ఎంతోమంది ప్రాణదానం కలుకుతుందన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని చిన్ని చెప్పారు. శుక్రవారం చిరు జన్మదిన భారీ ఎత్తున నగరంలో నిర్వహిస్తామని చిన్ని చెప్పారు. ఈ రక్త దాన శిబిరంలో కాకినాడ సిటీ ఫ్యాన్స్ పచ్చిపాల కోడి శ్రీను, నంబారి రవి, నీలాపు సూరిబాబు, ఐ రవి, పినిశెట్టి సుబ్రహ్మణ్యం, ఆర్ కుమారుస్వామి, పచ్చిపాల మధు, గోల్డ్ వాసు, కె రవి, దూడ సతీష్, మెగా ఫ్యాన్స్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాలు లేని సమాజం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలి....

**.....డా అడ్డాల**




**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న వృద్ధుల ఆశ్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యుల చే వృద్ధుల కు దంత వైద్య పరీక్షలు నిర్వహించి , అవసం మైన వారికి పళ్ళ సెట్ లు చేసిస్తామని తెలిపారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" మన కుటుంబాలకు మరియు సమాజాలకు పెద్దలు చేసిన గొప్ప సహకారాన్ని గుర్తు చేసుకోవాలని, మన పెద్దల జ్ఞానం, స్థితిస్థాపకత మరియు జీవిత అనుభవాలను అభినందించడానికి ఇది ఒక మంచి రోజు అని అన్నారు. 2025 సీనియర్ సిటిజన్ దినోత్సవం యొక్క థీమ్, "సమగ్ర భవిష్యత్తు కోసం వృద్ధుల స్వరాలను శక్తివంతం చేయడం"అని, సీనియర్ సిటిజన్లు మన సాంస్కృతిక వారసత్వం, కుటుంబ విలువలు మరియు చారిత్రక జ్ఞాపకాలను ప్రతిబింబిస్తారని,వారు ఆరోగ్యంగా ఉండటానికి,ప్రతి రోజూ ఆహారంలో ప్రోటీన్, ఫైబర్, హైడ్రేషన్ మరియు అవసరమైన విటమిన్లు అధికంగా ఉండే పౌష్టికాహార భోజనానికి ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం అని, సమతుల్యత మరియు శక్తిని కాపాడుకోవడానికి రోజువారీ కదలిక, నడక, సున్నితమైన యోగా మరియు తేలికపాటి శిక్షణను చేయడం, పజిల్స్, పఠనం, కళ లేదా సంభాషణల ద్వారా మానసిక శ్రేయస్సును పెంపొందించుకోవడం చేసుకుంటే ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చని అన్నారు. మనమందరం మన పెద్దలు మనల్ని చిన్నతనంలో ఎంత ప్రేమ గా చూసుకున్నారో అదే విధంగా వారినీ ప్రేమగా చూసుకుంటే, వృద్ధాశ్రమాలు లేని సమాజానికి తోడ్పడగలమని అన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి, డా నాగేంద్ర ,నిమ్మకాయల వెంకటేశ్వర రావు, వృద్ధులు ,పాల్గొన్నారు.

## దొంగ అరెస్ట్-93,99,965/-రు చోరీ సొత్తు స్వాధీనం..

**జిల్లా ఎస్పీ**



**కాకినాడక్రైమ్ :విశ్వం వాయిస్ న్యూస్** అన్నవరం సత్యనారాయణ స్వామి వారి కొండపై గత నెల 27న కారు డిక్కీ నుండి భారీగా బంగారు ఆభరణాలు చోరీ కేసులో నిందితుడు అల్లవరం మండలం మొగలమూరు గ్రామానికి చెందిన చింతా గణేష్(47)ను అరెస్ట్ చేసి వివిధ కేసుల్లో చోరీ కాబడ్డ రూ. 93,99,965/-లు విలువ చేసే 989.44గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నిందితుడు గణేష్ డబ్బు సంపాదన కోసం పుణ్య క్షేత్రాలు, సముద్ర తీర ప్రాంతాల్లో నిలిపిన కార్ల నుండి బంగారు ఆభరణాలు దోచుకుంటాడని,ఇతనిపై పలు పోలీసు స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నాయని తెలిపారు.కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించారు. కార్యక్రమంలో పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు, ఎస్బి డీఎస్పీ కేవీ. సత్యనారాయణ, సిఐ బి.సూర్య అప్పారావు, ఎస్సైలు శ్రీహరి బాబు, ప్రసాద్, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
శుక్రవారం 22 ఆగస్టు 2025
www.viswamvoice.com


# బాధితులకు అండగా నిలుస్తున్న డాక్టర్ ఖండవల్లి లక్ష్మిని జాతీయ అవార్డుతో సత్కారం

- మానవహక్కులకు భంగం కలిగినా అక్కడ మేం ఉంటాం
- అవగాహన సదస్సులు పెట్టి,ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నాం
- రాష్ట్రస్థాయి అవగాహన సదస్సులో పలువురు ప్రముఖులను సత్కారాలు
- హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ తాళ్ళూరి ప్రసన్న కుమార్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ భూమి మీద పుట్టిన ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా బతకాలన్నదే తమ ఉద్దేశ్యమని అందుకోసమే తమ సంస్థ గడిచిన 9 ఏళ్లుగా మానవ హక్కుల పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందనీ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ తాళ్ళూరి ప్రసన్నకుమార్ చెప్పారు.అన్ని ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు.సంస్థ తరుపున స్థానిక వై జంక్షన్ ఆనం రోటరీ హాలులో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నెలకొక జిల్లాలో మానవహక్కులపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, ఉచితంగా న్యాయ సహాయం చేస్తున్నామని తెలిపారు.ఎవరైతే హక్కులు కోల్పోయారో వారు తమను సంప్రదిస్తూ, వారికి అండగా ఉండి, సహకరిస్తామని ప్రసన్న కుమార్ చెప్పారు.ఎక్కడ మానవహక్కులకు భంగం కలిగినా అక్కడ తాము ఉంటామన్నారు.అందులో భాగంగానే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ,తెలంగాణ రాష్ట్రాల మహిళా విభాగం చైర్ పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు.ఇంకా జిల్లా స్థాయిలో విస్తృతంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మధ్య హ్యూమన్ రైట్స్ సంస్థల గురించి రాష్ట్రంలో ఎంక్వైరీ చేసారని ప్రసన్న కుమార్ చెబుతూ ఎందుకంటే మానవ హక్కుల పేరుతో పుట్టగొడుగుల్లా కొన్ని సంస్థలు పుట్టుకు రావడం చూస్తున్నామని అన్నారు. అయితే ఎంక్వైరీలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గత 9ఏళ్లుగా చేస్తున్న రిపోర్టు ప్రభుత్వానికి ఇచ్చామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ తో కల్సి పనిచేస్తున్నామన్నారు. కొంతమంది తమ సంస్థలో గతంలో పనిచేసిన వారిలో తేడా రావడంతో వారిని తొలగించామని ఆయన చెప్పారు. అలాంటివాళ్ళు తమ సంస్థ పేరు చెప్పి పనిచేస్తున్నట్టు తెలిసిందని, అయితే ఆలాంటి వారు తమ సంస్థ సభ్యులు కాదని ప్రసన్న కుమార్ స్పష్టం చేసారు. ఒకవేళ మానవహక్కుల సంఘం పేరుతో ఎవరైనా బ్లాక్ మెయిల్ చేసినా, ప్రలోభాలకు గురి చేసినా తమకు ఫిర్యాదు చేయవచ్చని హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా తెలిపిందని ఆయన చెప్పారు. మానవహక్కుల సంఘం పేరుతో బ్లాక్ మెయిల్ చేసినా, ప్రలోభాలకు గురి చేసినా తమకు తెలియచేస్తే తమ





మానవహక్కుల పరిరక్షణ పత్రికలో వారి ప్రచురించి హ్యూమన్ రైట్స్ కమిషన్ కి పిర్యాదు చేస్తామని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం కమిషన్ నియామకం లేనందున స్పందన రావడంలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజలకు సేవలు అందిస్తూ, సహాయ సహకారాలు అందించినవారిని గుర్తించి ఏటా నేషనల్ అవార్డ్స్ ఇస్తున్నామని ప్రసన్న కుమార్ తెలిపారు. అందులో భాగంగా మానవహక్కులు కాపాడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని.బాధితుల పక్షాన నిలబడి పోరాడుతున్నారని,ఎక్కడ మహిళలకు,యువతులకు అన్యాయం జరిగినా ఆమె అక్కడకు వెళ్లి వారికి న్యాయం జరిగేందుకు ధైర్యంగా పోరాడి కృషి చేస్తున్న ఖండవల్లి లక్ష్మిని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు అందచేసి సత్కరించామని ఆయన చెప్పారు.ఆమె చేసిన సేవలకు అభినందనలు తెలిపారు. అలాగే విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన ఐసిడిఎస్ అధికారిణి టి.కనకవల్లికి, తొర్లపాటి శీతల్ కు కూడా జాతీయ అవార్డులు అందించినట్లు ఆయన చెప్పారు.

**ఎక్కడా ఎలాంటి తప్పు చేయడం లేదు,**

-మహిళలకు అన్యాయం జరిగితే నిర్భయంగా పోరాడుతున్నా,
-జాతీయ అవార్డు ఇచ్చినందందుకు కృతజ్ఞతలు,
-హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉభయ తెలుగు రాష్ట్రాల మహిళా విభాగం చైర్ పర్సన్ ఖండవిల్లి లక్ష్మి

ఖండవల్లి లక్ష్మి మాట్లాడుతూ సేవా దృక్పథంతో తాను చేస్తున్న కార్యక్రమాలు చూసి తనను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉభయ తెలుగు రాష్ట్రాల మహిళా విభాగం చైర్ పర్సన్ గా నియమించిన జాతీయ అధ్యక్షుడు తాళ్ళూరి ప్రసన్న కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. తనను నియమించినపుడు ఎక్కడ ఎలాంటి తప్పు జరగకూడదని స్పష్టంగా చెప్పడంతో ఎలాంటి తేడాలు లేకుండా పనిచేస్తున్నానని తెలిపారు. ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగినా అక్కడకు వెళ్ళి వారికి న్యాయం జరిగేలా చేస్తున్నామన్నారు. సంస్థ విషయంలో చాలా నిజాయితీగా ఎలాంటి అవినీతికి తావులేకుండా పనిచేస్తున్నానని ఆమె స్పష్టం చేసారు. భయపడి వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్ళమని ప్రసన్న కుమార్ చెబుతూ ఉంటారని, ఆవిధంగా చేయడం వలన ఇప్పుడు నేషనల్ అవార్డు వచ్చిందని ఆమె వివరిస్తూ,టీమ్ సభ్యులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రీజనల్ చైర్మన్ పులి శ్రీనివాసరావు, ఏపీ స్టేట్ చైర్మన్ వై.వి.జగన్నాధరావు, సంస్థ డైరెక్టర్ డాక్టర్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా వీరందరితో పాటు రాష్ట్ర స్థాయి సదస్సుకు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నాగిడి శ్రీ లక్ష్మీ,జిల్లావినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జె ప్రసాద్,జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ పేరిచర్ల సూర్య ప్రభావతి,స్టెక్ ఇమ్యూనివాషన్ ఆఫీసర్ డాక్టర్ కోమలి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మేరీ వసంతి,రాజానగరం తహసీల్దార్ జి అనంతలక్ష్మి దేవి,రాజానగరం ఉమెన్ చైల్డ్ ఫర్ డిపార్ట్మెంట్ టీ కనకవల్లి,అడ్వకేట్, విజిలెన్స్ కమిటీ సభ్యులు ధర్నాలకోట వెంకటేశ్వరరా వు,తోర్లపాటి సీతల్, సంస్థ ప్రతినిధులు కండవెల్లి బేబీ,కిల్లాడి బేబీ,రత్న కుమారి,జె రాణితదితరులు హాజరయ్యారు.

# స్వర్ణాంధ్రలో ఘనంగా జాతీయ వృద్ధులదినోత్సవం

**వృద్ధులతో కలిపి కేక్ కట్చేసిన నిర్వాహకులు రాంబాబు**
**వృద్ధులు వృద్ధ దంపతులకు సత్కారం**
**100 మందికి దుస్తుల పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వృద్ధులు భావితరాలకు మార్గదర్శకులుగా భావించాలని వృద్ధులను చేరదీసి అందరూ గౌరవించాలని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు పిలుపునిచ్చారు.జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా వంద మంది వృద్ధులకు నూతన దుస్తులు బహుకరించి సమస్త కోసం శ్రమిస్తున్న దంపతులను సత్కరించారు . జీవితకాలం పిల్లలు, కుటుంబం, బరువు బాధ్యతలు, అంటూ తమ సర్వస్వం ధారబోసిన వారు నేడు వృద్ధాప్యంతో బాధపడకుండా చూడాలనే ఉద్దేశంతోనే స్వర్ణాంధ్ర ఉచిత వృద్ధాశ్రమాన్ని స్థాపించి నిర్వహిస్తున్నామన్నారు.. నగరంలోని దాతలు, అధికారులు, రాజకీయ నాయకుల మరియు ప్రజల స్వచ్ఛంద సహకారంతో స్వర్ణాంధ్ర అని నడుపుతున్నా మన్నారు.గత మూడు దశాబ్దాలుగా స్వర్ణాంధ్ర వేలమంది వృద్ధులకు ఆశ్రయం తోపాటు లక్షలాది మంది వృద్ధులు, నిరాశ్రయులకు ఉచిత అన్నదానం అందిస్తుంది అన్నారు. నిరాదరణకు గురవుతున్న వృద్ధులను పోలీసులు, అధికారులు తమ సంస్థకు అప్పగిస్తే వారిని ఆదరించి తిరిగి వారి కుటుంబాలకి చేరుస్తున్నామని, ఒంటరి జీవులని స్వర్ణాంధ్ర ఆదరిస్తుందన్నారు. గతి 27 సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర నిర్మాణ నిర్వహణలో చేదోడువాదోడుగా ఉంటున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవకులకు, సభ్యులకు ముఖ్యంగా దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సిబ్బంది కొండలరావు, దివ్య, సింధు, చిన్నారి, శంకర్రావు, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న రుడా చైర్మన్ బొడ్డు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో కందుకూరి వారి ఆహ్వానం మేరకు వివాహ వేడుకలో రుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని నూతన వధూవరులను హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ ఒకటో తారీఖున బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాజమండ్రి రాక



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా సెప్టెంబర్ ఒకటో తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి విచ్చేస్తున్న సందర్భంగా బిజెపి నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి, కొవ్వూరు మండల ఇన్చార్జ్ చెట్టుపల్లి శివ నాగరాజు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని గురువారం బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ నాగరాజు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో బిజెపి పార్టీ ఎంతో బలోపితంగా ఉందని, కుల మత చిన్న పెద్ద తేడా లేకుండా అందర్నీ ఆహ్వానించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని బూత్ కమిటీ సభ్యులను కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్యాలరావు, కెల్లా కేశవ్ తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎంపీడీవో భారతి ఆధ్వర్యంలో అక్షర ఆంధ్ర కార్యక్రమం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో అక్షర ఆంధ్ర కార్యక్రమములో భాగంగా మండల స్థాయి సమావేశము నిర్వహించడం జరిగినది.సదరు కార్యక్రమము నందు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దడానికి ప్రభుత్వం ఉల్లాస్ అనే కార్యక్రమము చేపట్టుట జరిగిందన్నారు.ఈ కార్యక్రమము 15 నుండి 59 సంవత్సరముల మధ్య వయస్సు లో చదువురాని వారిని గుర్తించుట జరిగిందన్నారు.అందు 10మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీరును కేటాయించుట జరుగుతుందని వారు నిరక్షరాస్యులను మేప్ చేసుకోవాలని సదరు కార్యక్రమము సెప్టెంబర్ నెల నుండి మొదలు కాబదాటుతుందని,మన మండలమునకు 3400 మందికి శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉందనీ ఎంపీడీవో భారతి అన్నారు. మిర్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ జె ఎస్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు, జిలానీ ఎ.పి.ఎం. వెలుగు, సి.సి.లు, ఉపాధిహామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ లు,మరియు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## కొవ్వూరులో అంగన్వాడీల మానవహారం

**ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలి**
**అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి**



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు:** అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం బస్టాండ్ సెంటర్లో నల్ల చీరలు ధరించి మానహారంగా బ్లాక్ డే నిర్వహించారు ఈ సందర్భంగా కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్. పుష్ప మాట్లాడుతూ 2014 నుండి కేంద్ర ప్రభుత్వం2019 నుండి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని 42 రోజుల చారిత్రక సమ్మె సందర్భంగా వేతనాలు పెంచుతామని యూనిట్స్ ఇచ్చిన తమ అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తామని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పినటువంటి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తయినప్పటికీ వేతనాలు పెంచకపోవడం సంక్షేమ పథకాల అమలు చేయకపోవడం అన్యాయమన్నారు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధనం కారణంగా అంగన్వాడీలు లబ్ధిదారులు తీవలు ఇబ్బందులు పడుతున్నారని సిగ్నల్ లేకపోవడం సర్వర్లు పనిచేయకపోవడంతో లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందించలేకపోతున్నామని తక్షణం రాష్ట్రప్రభుత్వం ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్. బ్రహ్మమ్మ వి.వసంత సిహెచ్ భవాని నాయకత్వం వహించారు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు


## బిఎస్ఎన్ఎల్ సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ ఆఫర్లు

- కేవలం రూపాయికే బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డు
- రూ 400కే జిఎస్టితో సహా ఇంటర్నెట్,444 ఛానల్స్ , 9ఓటీటీలు
- మొదటి నెలలో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా,రోజుకు 100 మెసేజిలు ఉచితం
- ఆగస్టు నెలాఖరు వరకు ఈ సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ .. సద్వినియోగం చేసుకోండి
- బిఎస్ఎన్ఎల్ జీఎం పలివెల రాజు వెల్లడి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** కేవలం ఒక్క రూపాయికే సిమ్ కార్డు అందించి మొదటి నెలలో 30 రోజుల అన్ లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్. లతో పాటు రోజుకు 2 జీబీ డేటా ఉచితంగా ఇస్తున్నట్లు భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) రాజమహేంద్రవరం బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు చెప్పారు.ఈ సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ ఈ నెలాఖరు వరకే ఉంటుందని ఆయన చెబుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక గోకవరం బస్సు స్టాండ్ దగ్గర గల నన్నయ్య సంచార భవనం 2వ అంతస్తులోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్రీక్వెన్సీ పెంచుతున్నామని, తక్కువ రీచార్జి ప్లన్స్ తో మెరుగైన సేవలు అందించడానికి బిఎస్ఎన్ఎల్ కృషి చేస్తోందని తెలిపారు. 30 రోజులకు రూ 199, 180 రోజులకు రూ 897, 365 రోజులకు రూ 1999, 395 రోజులకు రూ 2399 ల ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయని జీఎం పలివెల రాజు చెప్పారు. రూ 400కే జిఎస్టితో సహా ఇంటర్నెట్, 444 ఛానల్స్,9ఓటీటీలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్టీవి ప్లాన్స్ , డేటా ప్లాన్స్ తక్కువ చార్జితో రీచార్జి చేసుకోవచ్చని ఆయన వివరించారు. ఏజన్సీలో కూడా టవర్స్ అదనంగా పెట్టి ఫ్రీక్వెన్సీ పెంచామని ఆయన తెలిపారు. సిగ్నల్ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని జీఎం పలివెల రాజు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ అందించే సేవలను వినియోగించుకో వాలని ఆయన కోరారు. డిజిఎంలు సత్యనారాయణ,శైలజ, ఎజిఎంలు భమిడి శ్రీనివాస్, శారద, జయశ్రీ, విజయ భాస్కర రెడ్డి, రవీందరబాబు, డీఈ లు భీమరాజు,అప్పారావు, ఎస్ డీఈలు సురేష్ కుమార్, నాగార్జున, కృష్ణ,పీఆర్వో కె వాసు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న పెందుర్తి అభిరామ్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీశైలంలో భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారిని టిడిపి యువ నాయకులు సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ (మినిస్టర్) తనయుడు పెందుర్తి అభిరామ్ దర్శించుకున్నారు. రాజానగరం నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాల తో ఉండాలని ఆ మల్లికార్జున స్వామిని కోరుకున్నానని అభిరామ్ అన్నారు.

## వరద ఉధృతికి తీరప్రాంత గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్



**మామిడి కుదురు విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 21:** గోదావరి నది పరివాహక ప్రాంతం నుండి ఉధృతంగా వస్తున్న వరద దృష్ట్యా గోదావరి నది తీర ప్రాంత గ్రామస్తులు అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. గురు వారం స్థానిక మండల పరిధిలోని అప్పనపల్లి కాజు వే వద్ద వరద ఉధృతి పరిస్థితులను ఆయన స్వ యంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని కావున తీరప్రాంత ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉంటూ వాతావరణ, స్థానిక అధికారుల హెచ్చరి కలకు అనుగుణంగా సుర క్షిత ప్రాంతాలకు చేరుకో వాలన్నారు. అధికారులు వరద హెచ్చరికలకు అనుగుణం గా తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. వరద ఉధృతి పెరిగినట్ల యితే కొన్ని ప్రాంతాలలో రహదారులు నీటిలో మునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. తీర ప్రాంత వాసులు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావాలే తప్ప అనవసరంగా సంచరిం చరాదని ఆయన సూచిం చారు. ముంపు బాధితుల తరలింపు పునరావాస కేంద్రాల నిర్వహణపై అధి కారులు దృష్టి పెట్టాలన్నా రు. వరద ప్రమాద హెచ్చ రికలకు అనుగుణంగా ఏ యే గ్రామాలు ముంపు బారిన %శ్రీ%పడతాయో ఆయా గ్రామాలలో ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సునీల్ కుమార్, మండల ప్రత్యేక అధికారి మరియు డి ఎల్ డి ఓ వేణుగోపాల్ ఇన్చార్జ్ ఎంపీడీవో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు కి తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** (1)గణేష్ ఉత్సవం-2025కు సంబంధించి పోలీసు, రెవెన్యూ, ఫైర్, మున్సిపల్/పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ బోర్డు, విద్యుత్ శాఖ అధికారులతో కూడిన సింగిల్ విండో సిస్టమ్ ద్వారాఎటువంటి ఫీజు లేకుండా అనుమతి పొందే అవగాహనను నిర్వాహకుల తెలియజేయటం.(2) అన్ని పందిరిల నిర్వాహకులకు భద్రతా అవసరాల గురించి వివరించటం.(3) పందిరిల వద్ద ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే, వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు '112'కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని నిర్వాహకులకు సూచించటం.(4) భక్తి గీతాలు ప్లే చేయడానికి సౌండ్ సిస్టమ్‌ను ఉపయోగించేలా నిర్వాహకులకుసూచించటం.(5) పిల్లలు మరియు వికలాంగ వ్యక్తులను జలనిమజ్జన స్థలానికి లేదా విగ్రహాలను నిమజ్జనం చేయడానికి అనుమతించకూడదని ఈ విషయంలో వారి తల్లిదండ్రులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని నిర్వాహకులకు సూచిం చటం. చిన్నారులైన అబ్బాయిలు మరియు ఆడపిల్లలను జలనిమ జ్జన స్థలాలలో నీటిలోకి అనుమతించరాదు తెలియజేయటం జరిగింది.

## ఫైర్ వర్క్స్ షాపులలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరం గ్రామ శివారులో గల హోల్ సేల్ ఫైర్ వర్క్స్ షాపులలో ట్రైనీ అడిషనల్ డీఎస్పి ప్రదీప్తి, రాయవరం ఎస్సై సురేష్ బాబు తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫైర్ వర్క్స్ తయారీ, కార్మికుల పట్ల యాజమాన్యం తీసుకుంటున్న చర్యలు జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు, లైసెన్స్ వంటి పత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు సంభవించి, భవిష్యత్తులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని విధాలుగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఫైర్ వర్క్స్ షాపుల యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రదీప్తి వెంట ఎస్సై సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్ వీర్రాజు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గెద్దనాపల్లిలో ఈగల్ క్లబ్ అవగాహన





**జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్**
**కిర్లంపూడి ఎస్సై జి. సతీష్**

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని గెద్దనాపల్లి గ్రామ ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ నిర్మూలన మత్తు పదార్థాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన అలవాటు చేసుకోవాలి. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ వంటి అనుచిత చర్యలు ఎప్పటికీ సహించబడవు. అలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు. మత్తు పదార్థాలు, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. ఒకసారి అలాంటి వాటికి అలవాటు అయితే అది జీవితాన్నే నాశనం చేస్తుంది. విద్యార్థుల భవిష్యత్తు బంగారంలా వెలిగేలా చదువుపై దృష్టి పెట్టాలి. తల్లిదండ్రులు కూడా పిల్లలపై శ్రద్ధ చూపాలి. పాఠశాల చుట్టుపక్కల ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగినా లేదా ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పోలీసులు ఎప్పుడూ ప్రజల రక్షణలో ఉన్నారు. మీరు నిస్సంకోచంగా మాకు తెలియజేయండి అని విద్యార్థులకు సూచించారు

అలాగే కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ మాట్లాడుతూ 'సమాజంలో యువత భవిష్యత్తు సురక్షితంగా ఉండేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు. మీరు చదువుపై దృష్టి పెట్టి, మంచి పౌరులుగా ఎదగాలి. రోడ్డు రవాణా నియమాలు పాటించాలి. మోటార్‌సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. మత్తు పదార్థాలు, గుట్కా, సిగరెట్ వంటి దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండాలి. తల్లిదండ్రులు కూడా పిల్లలపై శ్రద్ధ వహిస్తే, సమాజం సురక్షితంగా ఉంటుంది. పాఠశాల పరిసరాల్లో ఏవైనా సమస్యలు గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయండి. మేము ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాము" అని విద్యార్థులకు హితవు పలికారు. ఈ సందర్భంగా ఈగల్ క్లబ్ సభ్యులు విద్యార్థులకు పాఠశాల పరిసరాల్లో ఎటువంటి ర్యాగింగ్ ఈవ్‌టీజింగ్, మత్తు పదార్థాల వినియోగం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే 9440796529, పోలీస్ వాట్సాప్ నంబర్ 9494933233, అలాగే 100/112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ డి.వి.రాజు, మురళీ శ్రీనివాస్, పి.డి. దేవి, బోధనా సిబ్బంది తో పాటు పిఎస్ఐ రాజు కూడా హాజరయ్యారు.


# వైసీపీ పాలనలో తిరుమల పవిత్రత పై, హిందూ భావజాలంపై అనేక దాడులు జరిగాయి

**చైర్మన్ బిఆర్ నాయుడు ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అనేక సంస్కరణ లను తీసుకొస్తున్నాం**
**జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ**




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో హిందూ భావజాలంపై, తిరుమల పవిత్రతపై చేసిన దాడులను తీవ్రంగా ఖండించారు.నెహ్రూ పేర్కొంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో తిరుమల ప్రాంతంలో అనేక అవకతవకలు జరిగాయి అన్నారు. ఆలయ భూములు, ఆస్తుల విషయంలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరించిందని టీటీడీ భూముల ఆక్రమణ, అమ్మకాలు జగన్ పాలనలోనే ఎక్కువగా జరిగాయని విమర్శించారు.భక్తుల విరాళాలను దుర్వినియోగం చేస్తూ, టీటీడీ నిధులను ప్రభుత్వ అవసరాలకు మళ్లించడం అనైతికమని మండిపడ్డారు. అదే సమయంలో, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తొమ్మిది రాష్ట్రాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు నెహ్రూ వెల్లడించారు. ఆయా రాష్ట్రాలు స్థలాలు కేటాయిస్తే, టీటీడీ నిధులతో ఆలయాల నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు.అలిపిరి ఘాటులో 25 ఎకరాల్లో భక్తుల కోసం వసతి గృహాల నిర్మాణం జరుగుతోందని చెప్పారు.టైమ్ స్లాట్ పద్ధతిలో ఉచిత బస్సుల సదుపాయం కల్పించి, గంటన్నరలోనే వైకుంఠం 3 కాంప్లెక్స్ ద్వారా స్వామివారి దర్శనం జరుగుతుందని వివరించారు.ప్రతిరోజూ 80 వేలకుపైగా భక్తులు, కల్యాణకట్టకు 30 వేలమంది పైగా వస్తున్నందున కొత్త మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఆధార్ ఆధారిత విధానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మానిటరింగ్ ద్వారా వేగవంతమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు.తప్పుడు ఆరోపణలపై ఖండన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై వస్తున్న ఆరోపణలు నిరాధారమని నెహ్రూ తేల్చిచెప్పారు. ఆయనకు ఉన్న కోటా టికెట్లు ఒక్కరోజు కూడా వాడలేదు. అయినా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది తిరుమలపై బురదజల్లడమేఅని అన్నారు.జగన్ ప్రభుత్వంపై విమర్శలుజగన్ రెడ్డి, భూమన కరుణాకరరెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "హిందూ మతంపై జగన్‌కు నమ్మకం లేదు. ఆయన పాలనలోనే దర్శనం టికెట్లను అమ్ముకున్న సందర్భాలు ఉన్నాయి" అని ధ్వజమెత్తారు. చివరగా నెహ్రూ పిలుపునిస్తూ హిందూ సంప్రదాయాలను కాపాడటం, తిరుమల పవిత్రతను నిలబెట్టడం మా ధర్మం. జగన్ ప్రభుత్వం చేస్తున్న హిందూ వ్యతిరేక చర్యలపై ప్రతి భక్తుడూ అప్రమత్తం కావాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ పాల్గొన్నారు.

# అధికారులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి





**అమలాపురం , జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 21:** వివిధ ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ పథకాలు అమలు తీరులో ఉత్తమ ప్రతిభను కనపరుస్తూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లాస్థాయి అధికారులకు పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శ కె విజయానంద్ 26 జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి జలవనరుల సంరక్షణ భూగర్భ జలాల పెంపు త్రాగునీటి వనరులు అభివృద్ధి, ప్రతి నీటి బొట్టును ఒడిసిప డుతూ నీటి వినియోగాన్ని తరం చేయుట,ప్రతి శాఖ డాక్యుమెంట్లను అప్లోడ్ చేయడం స్వామిత్వ సర్వే ఈనెల 23 మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నిర్వ హణ, పాజిటివ్ పబ్లిక్ సంతృప్తి స్థాయిల పురోగతిపై జిల్లాల వారీగా. సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి చెరువుల అభివృద్ధి భూగర్భ జలాల పెంపు పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ దస్త్రాలను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తూ కీప్ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్(కెపిఐ) డిజిట లైజేషన్ కొరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.. నిర్దేశిత గడువు నాటికి కేపిఐ పనితీరు నివేదికలను ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. నరేగా ద్వారా భూగర్భ జలాల పెంపుకు చర్యలు గైకొనాల న్నారు. స్వర్ణాంధ్ర విజన్ మానిటరింగ్ డాష్ బోర్డు నందు జిల్లా చెందిన అభివృద్ధి అంశాలను అప్లోడ్ చేయా లన్నారు. 8 వ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల ఇతివృత్తంతో మురికి నీటి కాలువలు శుభ్రం చేయడం నీటి నిల్వలు నివారణ కీటక ఉత్పత్తులపై నియంత్రణ చర్యలు వంటి అంశాలపై గ్రామస్థాయిలోఅవగాహన పెంపొందించాలన్నారు ప్రతి అంశంలో నాణ్యతకు పెద్దపీట వేస్తూ ప్రజా సంతృప్తి కొలమా నం గా పనిచేయాల్సిన ఆవ శ్యకత ఎంతైనా ఉంద న్నారు. స్వామిత్వ సర్వే గ్రామకంతల లో 4 దశలలో గ్రౌండ్ ట్రూత్కిం గ్ గ్రౌండ్ వాల్యూషన్ వ్యక్తరై జేషన్ 13 నోటిఫికేషన్ ప్రక్రియలను దశలవారీగా నిర్వహిస్తూ యాజమాన్యాలకు భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేని డిజిటలైజేషన్ చేసిన హ క్కుపత్రాలను అందించాల న్నారు. జిల్లా కోర్టులలో ఏపీపి ఏజీపీ జీపీ పోస్టులలో అర్హులైన అడ్వకేట్లను ఎంపిక చేసి ఖాళీలను జిల్లా జడ్జిల సమన్వయం తో రెవెన్యూ అధికారులు ఆయా పోస్టులలో ఇన్చా ర్జిలను నియమించేందు కు కృషి సల్పాలన్నా రు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పాఠశాలలకు గ్రేడింగులు ఇస్తూ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను జిల్లాకు 55 కేటాయించడం జరిగిందని నిర్దేశిత స్థాయిలలో పరిశుభ్రత అంశాల పారామీటర్లను సెల్ఫ్ అసెస్మెంట్ చేస్తూ అక్టోబర్ 2 తేదీ గాంధీ జయంతి రోజున జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వ ర్యంలో అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సంతృప్తి లక్ష్యంగా విద్యుత్ సరఫరా వైద్య సేవలు, నిత్యవసర వస్తువులు సరఫరా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దీపం 2 ఉచిత సిలిండర్లు సరఫరా వంటి అంశాలపై ప్రజా సంతృ ప్తిని మెరుగు పరచాల్సిన అవసరం ఉం దన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, డిపిఓ శాంతి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఉదయభాస్కర్ భూగర్భ గనుల శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి ఏపీ ఈపీడీసీ ఎల్ ఎస్సీ బి రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్లు రంగారావు నిర్మల్ కుమార్, రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు

## గండేపల్లి యువతి అదృశ్యం హైదరాబాద్‌లో ట్రేస్..



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్(ఐపీఎస్ )ఆదేశాల మేరకు మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులపై తక్షణ చర్యలు తీసుకుంటూ ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలానికి చెందిన 19 ఏళ్ల అవివాహిత యువతి అనామిక ఆగస్టు 19న కనిపించకపోవ డంతో, ఆమె తల్లిదండ్రులు ఆగస్టు 20వ తేదీ ఉదయం 10 గంటలకు గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు %జతీ.చీశీ. 254/2025 బ/೦% ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ సాంకేతిక సహకారంతో, జగ్గంపేట సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్, గండేపల్లి ఎస్‌ఐ శివ నాగబాబు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, కోటనందూరు, హైదరాబాద్ ప్రాంతాలకు గాలింపు దళాలను పంపారు. ఈ క్రమంలో యువతిని హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో గుర్తించి, సురక్షితంగా గండేపల్లికి తరలించినట్లు సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్ తెలిపారు.

## గోనేడలో శ్రీ వరేలమ్మ తల్లి 2వ వార్షికోత్సవ వేడుకలు

**అశ్లీల ప్రదర్శనలు లేకుండా చూడాలని కౌన్సెలింగ్ చేసిన**
**జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్**
**కిర్లంపూడి ఎస్సై జి.సతీష్**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో వెలిసిన శ్రీ వారేలమ్మ తల్లి 2వ వార్షికోత్సవ వేడుకలు కమిటీ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం నుండి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ వేడుకల సందర్భంగా గురువారం ఉదయం జగ్గంపేట సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ ఆలయ ప్రాంగణానికి చేరుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. ముందుగా వారు అమ్మవారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం అమ్మవారి గరగల ప్రదక్షిణ తిలకించారు. తర్వాత గుడి కమిటీ సభ్యులతో సమావేశమై ఎటువంటి అశ్లీల నృత్య ప్రదర్శనలు లేకుండా చూడాలని, వేడుకల సందర్భంగా ఎలాంటి ఘర్షణలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్ ,కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ ,పి ఎస్సై రాజా వారి సిబ్బంది,నీలం శ్రీనివాస్, నీలం శేఖర్, నీలం శ్రీను (తుగ్లక్ )తో పాటు గుడి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈనెల 23న పెద్దాపురం సీఎం పర్యటనపై ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా అధికారులు....



**పెద్దాపురం:విశ్వం వాయిస్ న్యూస్** స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 23న పెద్దాపురం పర్యటన ఏర్పాటులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.. అధికారులతో కలిసి పరిశీలించారు. గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రాష్ట్ర ముఖ్యమంత్రి టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్డు భవనాలు, పోలీస్ తదితర శాఖల అధికారులతో హెలిప్యాడ్, ప్రజా వేదిక, పీ4 ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించారు. హెలిపాడ్ నుంచి పెద్దాపురం కొండయ్య పేటలోని గృహాల వరకు ఏఎస్ఎల్ నిర్వహించారు. తొలుత పెద్దాపురం - జి.రాగంపేట రోడ్డులోని హెలిప్యాడ్, హెలిప్యాడ్ కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, పీ 4 కు పెద్దాపురం కొండయ్య పేటలోని గృహాలను, సామర్లకోట ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఉన్న పూర్ణ కళ్యాణమండపం ఇతర ప్రదేశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 23న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దాపురంలో పర్యటించనున్నారన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిని పూర్తి చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనిభారం పెంచుతున్నారు. వేతనాలు పెంచరా.?

**గత సంవత్సరం చారిత్రాత్మక సమ్మె లో ఇచ్చిన మాట మరిచారు**

**నల్ల చీరలు ధరించి ప్రభుత్వాల తీరుపై మానవహారంగా ఏర్పడి అంగన్వాడీ ల నిరసన**

**ఫేస్ యాప్ సహా పలు సమస్యలకు పరిష్కారం కోరుతూ ఎమ్మార్వో కు వినతిపత్రం**






**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా, అన్ని పనులకు అంగన్వాడీ వర్కర్లను ఉపయోగించుకుంటూ అందుకు అవసరమైన వసతులను సమకూర్చకుండా, అదనపు పని భారంతో ప్రభుత్వం తమను ఇబ్బంది పెడుతుందని ఆల్ ఇండియా అంగన్వాడి వర్కర్స్ %ఓ% హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆదేశాల మేరకు, గురువారం మండల కేంద్రమైన రాయవరంలో, మండల అంగన్వాడీ యూనియన్ కార్యకర్తలు నల్ల చీరలు ధరించి నినాదాలు చేస్తూ,మానవహారం గా ఏర్పడి నిరసన తెలిపారు. అనంతరం పలు సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో ఐపి శెట్టి కి అందించారు. వినతి పత్రం లోని సమస్యలను పత్రికా ముఖంగా వారు తెలియజేస్తూ, భారతదేశ వ్యాప్తంగా 2014 నుండి కేంద్ర ప్రభుత్వం, 2019 నుండి రాష్ట్ర ప్రభుత్వం తమపై పని భారం పెంచాయే తప్ప, వేతనాలు పెంచలేదని, తామంతా కలిసి గత సంవత్సరం లో 42 రోజుల చారిత్రాత్మకమైన సుదీర్ఘ సమ్మె చేయగా జూలై నెలలో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి, ఏడాది గడిచినా ప్రభుత్వం నోరు మెదపడం లేదని వాపోయారు. 2022 లో ఇచ్చిన మొబైల్ ఫోన్స్ సరిగ్గా పని చేయక అంగన్వాడి సెంటర్ నిర్వాహకులు గా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పాత ఫోన్లు కావడం, పోషణ ట్రాకర్, బాల సంజీవని వంటి యాప్ లు, అప్గ్రేడ్ వెర్షన్ అవ్వడంతో మొబైల్ ఫోన్లు సపోర్ట్ చేయడం లేదని, పైగా యాప్ లలో ఎప్పటికప్పుడు అప్లోడ్ చెయ్యకపోతే సరుకులు ఇవ్వము అని చెప్పటం తమను మరింత ఇబ్బంది కి గురి చేస్తుందన్నారు. పదవ తరగతి కనీస విద్యార్హత తో చేరిన అంగన్వాడీ కార్యకర్తలకు కఠినమైన పదాలు అర్థం కావడం లేదని, మారుమూల గ్రామ ప్రాంతాలలో నేటికీ సిగ్నల్స్ రాక మేము ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, అధికారులు మాత్రం ఏమి పట్టనట్లు తమపై ఒత్తిడి చేస్తున్నారని విమర్శించారు. గర్భిణులు,బాలింతలు చిన్న పిల్లల కు పేస్ యాప్ రద్దు చేయాలని, లబ్దిదారులు అంగన్వాడీ సెంటర్ కు సరుకుల నిమిత్తం వచ్చినప్పుడు సిగ్నల్ రాక, సర్వర్ పనిచేయక ఇబ్బంది పడుతున్నామని, లబ్ధిదారులకు అందించే సరుకులన్నీ ఒకసారి రాకపోవడంతో, పలుమార్లు లబ్ధిదారులను పిలుస్తుంటే, లబ్ధిదారులు కూడా తమపై అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాలు తమ సమస్యలను గుర్తించాలని, ముఖ్యంగా వేతనాలను పెంచి, మినీ అంగన్వాడి వర్కర్లను మెయిన్ వర్కర్లు గా మార్చుతూ జీవో విడుదల చేయాలన్నారు, అన్ని యాప్స్ కలిపి ఒక యాప్ గా మార్చాలని, ఫేస్ యాప్ లో ఇన్,అవుట్ లను రద్దు చేయాలని, అంగన్వాడి సెంటర్ నిర్వాహకులకు 5జి నెట్వర్క్ తో కూడిన ట్యాబ్ లను అందించాలని, కొత్తగా చేరిన నిర్వాహకులకు ప్రధానమంత్రి మాతృ వందనం పథకం కు సంబంధించిన పనులు అప్పగించరాదని, గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేసి, హెల్పర్లు ప్రమోషన్ల ను పొందడానికి గైడ్లెన్స్ రూపొందించడం తో పాటు తమను ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు అర్హులుగా చేర్చాలని వినతిపత్రం ద్వారా పలు సమస్యలను ఎమ్మార్వో కు అందించి, ఈ సమస్యలపై ప్రభుత్వాలు వెంటనే అంగన్వాడి యూనియన్స్ ను చర్చలకు ఆహ్వానించి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయవరం మండల అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎస్. కృష్ణకుమారి, డి. ఆదిలక్ష్మి, సిహెచ్. సత్యవేణి, ఎస్. నూకరత్నం, కె. కమల రాయవరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

**దివ్యాంగుల అధ్యక్షులు లావేటి వెంకటేశ్వరరావు**



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకంలో దివ్యాంగులను కూడా చేర్చాలని రామచంద్రపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల అధ్యక్షులు లావేటి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని అవయవాలు సరిగా ఉన్న వాళ్ళకి ఇచ్చే ప్రోత్సాహకాన్ని వికలాంగులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మానసిక శారీరక ఇబ్బందులు ఎదుర్కొనే దివ్యాంగులకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో కొంత రాయితీ ఇస్తున్నారని, అయితే ప్రభుత్వం వసూలు చేసే ఛార్జీలను పూర్తిగా రద్దుచేసి ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. దివ్యాంగులకు అందరికీ కూడా ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా చూడాలని లేని ఎడల రాష్ట్రంలో దివ్యాంగులు అందరూ ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులు ఆత్మ గౌరవమే మాలక్ష్యం అని, హామీ ఇచ్చి వారి ఓట్లతో గద్దెనెక్కారు.అధికారం చేపట్టిన ఆరు నెలలకి దివ్యాంగుల పట్ల వారి కుట్ర ప్రకారం సదరన్ సర్టిఫికెట్లు రీ వేరిఫికేషన్ అంటూ నానా ఇబ్బందులు పెడుతూ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు.రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్ పొందుతున్న ఎనిమిది లక్షల ఇరవై వేల మంది దివ్యాంగులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వెంకటేశ్వర్లు తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దివ్యాంగుల సంక్షేమ పథకాలలో వారికి రావాల్సిన రాయితీలు, న్యాయమైన కోరికలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతానని హామీలు కురిపించి నేడు కనీసం వారికి జరుగుతున్న అన్యాయానికి నోరు మెదపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి దివ్యాంగుల సమాజానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది దివ్యాంగుల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని దివ్యాంగుల అధ్యక్షులు లావేటి వెంకటేశ్వరరావు హెచ్చరించారు

# యువత భవిష్యత్తుకు బంగారుబాట

**యువతలో సృజనాత్మక.. నైపుణ్యాల ప్రదర్శన ఎంటర్ ప్రెన్యూర్ సమ్మిట్-2025 వర్క్ షాప్ నాంది**

**యువతను పారిశ్రామికు లుగా తీర్చిదిద్దేందుకు భవానీ చారిటబుల్ ట్రస్టు కృషి**

**రాజమండ్రి చరిత్రలోనే ఈ తరహా మొదటి సమ్మిట్**

**రాజమండ్రిని ఉద్యోగ, ఉపాధి కల్పనకు ఇంక్యుబేషన్ హబ్ గా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త ఉండాలనేది కూటమి లక్ష్యం : చైర్మన్ బొడ్డు వెంకట రమణచౌదరి**





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** యువతలో సృజనాత్మకను, నైపుణ్యాలను వెలికితీసి వారిని పారిశ్రామికులుగా తీర్చిదిద్దేదుకు తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాజమండ్రి ఎంటర్ ప్రెన్యూర్ సమ్మిట్-2025 వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. భవానీ చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో మంజీరా హోటల్ లో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, జనసేన రాజమండ్రి సిటీ అధ్యక్షులు వై శ్రీను తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ వరల్డ్ ఎంట్రప్రెన్యూర్ డే ను పురస్కరించుకుని ఒకరోజు ముందుగానే రాజమండ్రి నగరంలో తమ ట్రస్టు సౌజన్యంతో వినూత్న రీతిలో ఐడియా పిచ్ పేరుతో యువతలో నైపుణ్యాలు ప్రదర్శించడానికి ఈ వేదిక చక్కని అవకాశం కల్పిస్తుందని అన్నారు. ఈ వర్క్ షాప్ లో సుమారు 150 టీంలు వారి ఆవిష్కరణలతో హాజరుకావడం గొప్ప విషయమని ఆయన అభినందించారు. రాజమండ్రి అన్నింటిలో ముందుండాలని,మనం ట్రెండ్ సెట్ చేయాలని ఆయన కోరారు.ఇది యువత భవిష్యత్తుకు చాలా మంచి కార్యక్రమమని, వారి భవిష్యత్తుకు బంగారుబాట వేస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. రాజకీయ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించడం ఎలాగూ జరుగుతుందని, అయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వారు యువ పారిశ్రామికులుగా ఎదగడానికి దోహదపడే ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. తమకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎన్నికల ప్రచారంలో తనను యువత కోరేవారని ఆయన చెప్పారు. అందుకే 15 నెలల క్రితం తాను రాజమండ్రిని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ఇంక్యుబేషన్ సెంటర్ గా తీర్చిదిద్దుతానని, యువత అద్భుతాలు చేస్తారని తాను యువ నేత నారా లోకేష్ కు ఆనాడే చెప్పానని,తన మాటలు విన్న కొందరు ఇంక్యుబేషన్ సెంటర్ ఏమిటి అన్నట్లుగా మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. తన ఆలోచనలకు తగినట్లుగానే కూటమి ప్రభుత్వం అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేసి,మరో ఐదు కేంద్రాల్లో కూడా వాటి ఏర్పాటుకు అనుమతి ఇచ్చిందని అందులో రాజమండ్రిని ఎంచుకున్నందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సంతోషం వ్యక్తంచేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. యువతకు వినూత్న ఆలోచనలను, ఆవిష్కరణలను ఒక అలవాటుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. యువత పారిశ్రామికులుగా స్థిరపడాలని ఆసక్తి చూపుతున్నారని, వారికి అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని నిపుణులు ఎంపిక చేస్తారని వారిని రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు అప్పగిస్తామని ఆయన చెప్పారు. ఇది ఆరంభమని ముందుముందు మరింత మంది యువ పారిశ్రామికవేత్తలను తయారు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇక్కడకు వచ్చిన యువత,వారి తల్లిదండ్రులను, సంస్థలను ఆయన అభినందించారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ భవానీ చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఇలాంటి ఎంటర్ ప్రెన్యూర్ సమ్మిట్ నిర్వహించడం గొప్ప విషయమని, సాధారణంగా ఇలాంటివి ఢిల్లీ, హైదరాబాద్ చెన్నై వంటి పెద్ద నగరాల్లో జరుగుతాయని అన్నారు. రాజమండ్రిలో ఏర్పాటు చేసిన ఈ సమ్మిట్ కు సుమారు 130 నుంచి 150 టీంలు హాజరుకావడం అభినందనీయమని ఆయన చెప్పారు. వీరి ఆవిష్కరణలను కమిటీ పెద్దలు జడ్జి చేసి ఎంపిక చేస్తారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ వికసిత భారత్ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యువ మంత్రి నారా లోకేష్ ముందుకు తీసుకు వెళుతూ ప్రతి ఇంటిలోను ఒక పారిశ్రామిక వేత్త ఉండేలా కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. అందుకు దోహదపడే విధంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఈ సమ్మిట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం నైపుణ్యం కలిగిన ప్రాజెక్టులను జడ్జీలు ఎంపిక చేసి వారికి నగదు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**యువతను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలు**

రూ. కోటి 50 లక్షలు ఇచ్చేందుకు హామీ

కాగా నేటి తరం ఆలోచనలకు తగ్గట్టుగా యువత ఈ సమ్మిట్లో ప్రదర్శించిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ఈ ఆధునిక ప్రపంచానికి తగ్గట్టుగా... నేటితరం అలాగే భవిష్యత్తు తరాలకు తగిన విధంగా రూపొందించి ప్రదర్శించిన ప్రాజెక్టు చాలా ఆకర్షణగా నిలిచాయి. ఈ నేపథ్యంలో ఫ్రెష్‌పాడ్ హెల్మెట్ తిసిన్విజన్ మిషన్ ప్రాజెక్టు ఎంతో ఆకర్షణగా నిలిచి నచ్చడంతో ఆ ప్రాజెక్టుకు ఇన్వెస్ట్‌మెంట్ పెట్టేందుకు జాస్పీస్ సంస్థ సీఈఓ శ్రీ ఆరుమిల్లి ముందుకు వచ్చారు. సుమారు రూ. కోటి 50 లక్షలు పెట్టుబడి పెట్టేందుకు ఆయన ఆసక్తి చూపారు. అలాగే మార్విన్ ఏరో స్పేస్ ప్రాజెక్టు కూడా ఆయనకు నచ్చడంతో ఆ ప్రాజెక్టుకు కూడా ఆయన పెట్టుబడిపెట్టేందుకు శ్రీ ఆరుమిల్లి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా శ్రీ ఆరుమిల్లి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో చాలా చక్కటి సమ్మిట్ జరిగిందన్నారు. నేటి యువత రూపొందించి ప్రదర్శించిన ప్రతి ప్రాజెక్టు చాలా సృజనాత్మకంగా భవిష్యత్తు తరాలకు బాగా ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. చక్కటి వాతావరణంలో సమ్మిట్ నిర్వహించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసును ఆయన అభినందించారు. ఇటువంటి సమ్మిట్లు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్టీసీ కార్ డ్రైవర్



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం నుండి రాజమండ్రి పని నిమిత్తం వెళ్ళి వస్తుండగా రామచంద్రపురం పట్టనానికి చెందిన వ్యక్తి ఆర్టీసీ బస్ లో ఫోన్ పోగొట్టుకున్నారు.అయితే అదే బస్ లో రామచంద్రపురం ఆర్టీసీ కార్ డ్రైవర్ జొన్నకూటి నాని బాబు రాజమండ్రి నుండి తిరిగి వస్తుండగా దొరికింది.తన మంచి మనసుతో పోగొట్టుకున్న ఫోన్ బాధితుడుకి స్థానిక ఆర్టిక కార్యాలయం వద్ద ఫోన్ తిరిగి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాని బాబుకి పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రశాంతంగా ఉన్న పల్లె ప్రాంతాలలో అలజడులు సృష్టిస్తున్న అధికారులు

**అధికారుల తీరుపై మండిపడ్డ అశోక్ బాబు**



**భట్టిప్రోలు విశ్వం వాయిస్ న్యూస్ :-** చట్టం అధికార పార్టీకి చుట్టంగా మారిందా అంటే! బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామంలో అధికార పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్న పంచాయతీ,పోలీసు, రెవెన్యూ శాఖల తీరు అర్ధం పడుతుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చింతమోటు గ్రామంలో వైయస్సార్సీపీ చేపట్టిన బాబు మారిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమానికి ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని తొలగించాలని,ఏకంగా మండల స్థాయి ప్రభుత్వ అధికారులే అత్యుత్సాహం చూపించడంతో చింతమోటు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు కు తెలియజేయడంతో హుటాహుటిన చింతమోటు గ్రామానికి వచ్చి మేము ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలు అభ్యంతరమైతే గ్రామపంచాయతీ వారికి ఎటువంటి చలానాలు కట్టకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన అన్ని పార్టీల ఫ్లెక్సీలను తొలగించాలని,ఆ తరువాత ఎవరైతే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలనుకున్నారో వారి వద్ద చట్టబద్దంగా చలానా తీసుకొని మరలా ఎటువంటి ఆంక్షలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునే విధంగా చెయ్యాలని అన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామ వాతావరణంలో రాజకీయ కలుషితం అవ్వకుండా సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని కోరారు. కానీ భట్టిప్రోలు మండల తహసీల్దార్ ఎంపీడీవో మరియు వేమూరు, చుండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ లు,భట్టిప్రోలు వేమూరు కొల్లూరు సబ్ ఇన్స్పెక్టర్లు రాజ్యాంగ బద్దులుగా విధులు నిర్వహించకుండా పాలకపక్షానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, ఇటువంటి వాతావరణానికి కారకులైన అధికారులను ప్రజలు గమనిస్తున్నారన్నారు,సరి అయిన రీతిలో ప్రజలు బుద్ధి చెబుతారని ఈ అధికారులను వెనుక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకులకు వచ్చే స్థానిక ఎన్నికలలో ఓటర్లు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు అని, అధికారుల తీరుపై అశోక్ బాబు మండిపడ్డారు. అనంతరం అత్యంత పెనుగులాటలో ఉత్తంత భరితంగా ఏర్పాటు కల నుంచి పోలీసులు అరెస్టు చేసి భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాన్సూన్ హైజెన్ కార్యక్రమం



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మాన్సూన్ హైజెన్ కార్యక్రమం అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు.ఈ జాగ్రత్తలు సమాజంలో తోటి వారికి కూడా తెలియజేయాలని చెప్పారు.అందరూ కూడా పరిశుభ్రమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 24 న జిన్నారం నూతన కోర్టు ప్రారంభం

**పటాన్ చెరు**

జిన్నారం మండల ప్రజల చిరకాల కోరిక అయిన కోర్టు ప్రారంభం ఈనెల 24వ తేదీ ఆదివారం నాడు ప్రారంభానికి ముహూర్తం ఖరారు అయినట్లు అధికారులు తెలిపారు,ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,న్యాయవాదులు, స్థానిక నాయకుల తో కలిసి పర్యవేక్షించారు. మండల ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న న్యాయస్థానం ఏర్పాటు కల నెరవేరనుందని రవీందర్ గౌడ్ తెలిపారు. కోర్టు అందుబాటులోకి వస్తే స్థానిక

# అన్నదాత.. గుండెకోత

మంచిర్యాల



కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మంచిర్యాల జిల్లాలో బీతావాహ పరిస్థితులు కనిపించాయి. ఎగువనున్న మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. ప్రాణహిత, గోదావరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. రోడ్లు, కల్వర్టులు కొట్టుకపోయి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇదంతా ఒక ఎత్తైతే.. భారీ వర్షాలు, వరదలకు పంట పొలాలు నీట మునిగాయి. పెద్ద మొత్తంలో వరి, పత్తి, కూరగాయాల పంటలు దెబ్బతిన్నాయి. ఏపుగా ఎదిగిన మొక్కలు నీట మునిగి వాడిపోయాయి. వరద తాకిడి వరి పైరు కొట్టుకపోయింది. ఒక్క మంచిర్యాల జిల్లాలోనే 7,952 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. భారీ వర్షాల కారణంగా మంచిర్యాల జిల్లాలోని 11 మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. జిల్లా వ్యాప్తంగా 3230 ఎకరాల్లో వరి, 4698 ఎకరాల్లో పత్తి, 22 ఎకరాల్లో కూరగాయలు, రెండు ఎకరాల పసుపు పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండే అవకాశాలున్న నేపథ్యంలో పంట నష్టం మరింత పెరగొచ్చని భావిస్తున్నారు. అత్యధికంగా కన్నెపల్లి మండలంలో 918 ఎకరాల్లో వరి, 1211 ఎకరాల్లో పత్తి నీట మునిగింది. పసుపు పంట సైతం నష్టపోవాల్సి వచ్చింది. భీమిని మండలంలో 245 ఎకరాల్లో వరి, 941 ఎకరాల్లో పత్తి, 20 ఎకరాల్లో కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. వేమనపల్లిలో 520 ఎకరాల వరి, 650 ఎకరాల పత్తి పంటలను వరదలు మంచెత్తాయి. బెల్లంపల్లి మండలంలోనూ దాదాపు వెయ్యి ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారు. భారీ వర్షాలు, వరదలతో నీట మునిగి నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఆరుగాలం కష్టపడితే గానీ రెక్కాడితే డొక్కాడని బతుకులనీ, పంట నష్టంతో లక్షల రూపాయలు పెట్టుబడి నీళ్ల పాలయిందని వాపోతున్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

**సర్కారు సాయం చేయాలే..**

మాది కన్నేపల్లి. ఎడతెరిపి లేని వానతో మా పత్తి చేనులోకి భారీగా వరద చేరింది. పత్తి చెట్లు ఏపుగా పెరిగినయ్. ఈ సారి దిగుబడి మంచిగా వస్తుందని ఆశపడ్డాం. కానీ వరదలు మా చేను మొత్తం ముంచెత్తినయ్. దాదాపు లక్ష నష్టపోయాం. కంటికి రెప్పలా కాపాడుకున్న పత్తి కండ్ల ముందే నాశనమైపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలే. అప్పులపాటు కాకుండా మాకు సాయం చేయాలే. %–% గురుండ్ల శ్రీమతి, కన్నేపల్లి

**నాలుగు ఎకరాల పంట మునిగింది..**

నేను నాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేసిన. చేను ఏపుగా పెరిగిందని సంతోష పడ్డా. కానీ వర్షాలతో నెన్నెల ఎర్రవాగు పొంగి నా చేనును మొత్తం నీళ్లలో ముంచింది. లక్షన్నర దాకా నష్టం జరిగింది. పెట్టుబడికి అప్పులు తెచ్చినం. పంటకు పరిహారం ఇప్పించి ప్రభుత్వం ఆదుకోవాలే. రైతులకు అండగా నిలవాలే. %–% ఠాకూర్ అరుణ్‌కుమార్, నెన్నెల

# గాడి తప్పుతున్న విద్యాశాఖ

ఆదిలాబాద్




విద్యాశాఖ గాడి తప్పుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, అధికారుల ప ట్టింపులేమి వెరసీ ఆ శాఖపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏడేళ్లుగా రెగ్యులర్ డీఈవో లేకపోవడంతో ఉద్యోగులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రభుత్వం ఇటీవల ఐఏ ఎస్ అధికారికి ఇన్‌చార్జి డీఈవో బాధ్యతలు అప్పగించింది. ఉట్నూర్ ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహిస్తున్న ఖుష్బూగుప్తాకు ఇప్పటికే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి అదనపు బాధ్యతలు సైతం ఉన్నాయి. నాలుగు కీలక బాధ్యతలు ఉండడంతో విద్యాశాఖపై ఫోకస్ పెట్ట డం లేదని తెలుస్తోంది. ఈనెల 5న బాధ్యతలు స్వీకరించగా, ఇప్పటివరకు కనీసం కార్యాలయాన్ని సైతం సందర్శించకపోవడం గమనార్హం.

**ఏడేళ్లుగా ఇన్‌చార్జీలే..**

2018 నుంచి జిల్లాకు ఇన్‌చార్జి డీఈవోలతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోతున్నాయి. సర్కారు బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేద నే విమర్శలున్నాయి. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం, కొందరు గురువులు వి ద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించడం, తోటి ఉపాధ్యాయులతో గొడవలు పడటం, ఇష్టానుసారంగా విధులకు హాజరుకావడం, పాఠశాల నిధులు కాజేయడం, కార్యాలయ ఉద్యోగులు పలువురు అక్రమాలకు పాల్పడటం వంటివి చోటు చేసుకుంటున్నాయి. పర్యవేక్షణ కొరవడడంతోనే ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. 2018లో రెగ్యులర్ డీఈవోగా జనార్దన్ ఉండగా, ఆయనను సరెండ్ చేశారు. ఆ తర్వాత డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రవిందర్ రెడ్డి, నిర్మల్ ఏడీగా పనిచేసిన ప్రణీత ఇన్‌చార్జి డీఈవోలుగా వ్యవహరించారు. వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఏప్రిల్ నుంచి జూలై వరకు ఇన్‌చార్జి డీఈవోగా పనిచేశారు. ఈనెల 1న ఆయనను విధులను తప్పించి ఐటీడీఏ పీవోకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఉట్నూర్‌లోనే బా ధ్యతలు స్వీకరించిన సదరు అధికారి ఇప్పటివరకు జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయాన్ని సందర్శించకపోవడం గమనార్హం.

**ఉట్నూర్‌కే ఫైల్స్..**

జిల్లా విద్యాశాఖకు సంబంధించిన ఫైల్స్‌ను ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు ఉట్నూర్‌కు తీసుకెళ్తున్నా రు. ఐటీడీఏ పీవోగా ఉన్న ఇన్‌చార్జి డీఈవో అక్కడే ఉండడంతో వారి వద్దకే ఫైళ్లను తీసుకెళ్తున్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. అలాగే విద్యాశాఖ నుంచి విడుదలయ్యే ప్రకటనలు, ఇతర ఉత్తర్వులు, ఫైళ్లపై సంతకాల కోసం తరచూ వెళ్లాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

# మట్టి మేలు తలపెట్టి..!

మంచిర్యాల



సంప్రదాయంగా వస్తున్న పండుగలను ప్రస్తుతం జరుపుకునే విధానంలో చేస్తున్న పొరపాట్లు పర్యావరణానికి ఎన్నో అనర్థాలు తెచ్చి పెడుతున్నాయి. వినాయక చవితి రోజు చేస్తున్న పొరపాట్లు చీకట్లు మిగుల్చుతున్నాయి. కానీ.. వినాయక చవితి అనగానే ఆకర్షణ, హంగు, ఆడంబరాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా కొన్నేళ్లుగా రంగుల వినాయకులకు తీసిపోకుండా వివిధ రూపాలతో భక్తులను ఆకట్టుకునే విధంగా మట్టి గణపయ్యలను చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కనుమరుగవుతున్న కులవృత్తిని కాపాడాలనే సదుద్దేశంతో మట్టి వినాయకుల తయారీతో పాటు ఎంతోమందికి ఉపాధినిస్తున్నారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన నాగపూరి రాజేంద్రప్రసాద్ మంచిర్యాలలోని సున్నబట్టివాడలో నివాసం ఉంటున్నారు. ఎంబీఏ, ఎంకాం పూర్తి చేసిన ఆయన కులవృత్తితోపాటు పర్యావరణ పరిరక్షణకు ఆలోచన చేశారు. 2015లో ఏడు మట్టి విగ్రహాలు తయారీ చేసి విక్రయించారు. 2018లో 52 మట్టి ప్రతిమలను రూపొందించి పర్యావరణ హితానికి నడుం బిగించారు. ప్రస్తుతం శ్రీగణేష్ క్లే వర్క్ పేరిట సంస్థను ఏర్పాటు చేశారు. దాదాపు 80 మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నారు. ముమ్మందు దీపావళికి ఉపయోగించే ప్రతిమలు, ఇంట్లో వినియోగించే మట్టిపాత్రలు, కుండలు ఇలా అన్ని రకాలు తయారీ చేయాలని నిర్ణయించారు.

**మట్టివిగ్రహాలతో ఆదాయం భళా..**

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయకుల తయారీ సరఫరా టెండర్ దక్కించుకున్నారు. 40వేల వినాయకులు సరఫరా చేయనున్నారు. మరోవైపు రెండో అన్నవరంగా పేరొందిన గూడెం సత్యనారాయణ టెంపుల్‌లో ఏర్పాటు చేసే మట్టి వినాయకుడు ఇక్కడే తయారు చేశారు. ఆదిలాబాద్ బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ 2వేల మట్టి వినాయకుడు ఆర్డర్ ఇచ్చింది. ఎనిమిది నుంచి తొమ్మిది అడుగుల ఎత్తులో మట్టి వినాయకులు తయారు చేశారు. వినాయకుల తయారీలో కర్ర, మట్టి, గడ్డితో తడి సున్నం, వాటర్ కలర్‌లు విని యోగించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ప్ర భుత్వం పర్యావరణంతోపాటు కులవృత్తులను ప్రో త్సహించటానికి ప్రభుత్వ స్థలం లీజుకు ఇస్తే మరింత మందికి ఉపాధినిస్తానని రాజేంద్రప్రసాద్ తెలిపారు.

**తాతల కాలం నుంచి..**

తాతల నుంచి వచ్చిన వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని మట్టి వినాయకులు తయారీ చేసి ఆదర్శంగా నిలుస్తున్నాడు మంచిర్యాలకు చెందిన తాళ్లపల్లి తిరుపతి. ఇంటర్ పూర్తి చేసి కులవృత్తి మట్టికుండల తయారీలో తర్ఫీదు పొందాడు. స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికుల సహకారంతో ఏటా 2వేల విగ్రహాలకు పైన మట్టి విగ్రహాలు తయారు చేసి ఆర్డర్‌పై ఇస్తుంటాడు. మూ డు కుటుంబాలు మట్టి వినాయకుల తయారీలో పాలు పంచుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. చిన్న విగ్రహాలను చూడముచ్చటగా తీర్చిదిద్ది మార్కెట్లో విక్రయిస్తుంటా రు. మట్టికి సులువుగా కరిగే గుణం ఉంటుంద ని, విగ్రహాల తయారీలో చెరువు మట్టి వినయోగంతో పూడిక సమస్య తొలగిపోతందుని అందుకే మట్టికి ప్రాధాన్యం ఇస్తున్నామని తిరుపతి తెలిపారు.

## అంగరంగ వైభవంగా కొవ్వూరు ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి ప్రమాణ స్వీకార మహోత్సవం



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఏఎంసీ చైర్మన్ గా నాదెళ్ల శ్రీరామ్ చౌదరి ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం చాగల్లు మండలం చాగల్లు నుంచి పంగిడి దొమ్మేరు మీదుగా బైక్, కార్లు, ట్రాక్టర్ల ర్యాలీతో కొవ్వూరు పట్టణంలోని పరిమి కళ్యాణమండపంలో ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తుందని, పార్టీకి అండగా ఉంటూ కష్ట కాలంలో పార్టీని ఆదుకున్న వారికి ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ మర్చిపోదని తెలిపారు. యువకులను ప్రోత్సహించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు నిదర్శనమే ఈ ఏఎంసి చైర్మన్ పదవిని అన్నారు. జగన్మోహన్ రెడ్డి రైతులను పూర్తిగా విస్మరించాడని, నిరుద్యోగులను దగా చేశాడని అన్నారు. రాబోయే పంచాయితీ మున్సిపాలిటీ జడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్లలో వైసీపీకి డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. నూతనంగా ఎన్నికైన ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాట్లాడుతూ కుల మత పార్టీ బేదం లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని, వ్యవసాయ కమిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ మరొక 15 సంవత్సరాలు కూటమీ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం నడిపిస్తుందని, మనమందరం ఐక్యతతో ముందుకు నడవాలని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరాం కు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్యుతరామయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో–ఆపరేటివ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కొవ్వూరు మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి, అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పీక్కి నాగేంద్ర, కొవ్వూరు మండలం టిడిపి అధ్యక్షులు వట్టుకుట్టి వెంకటేశ్వర్లు, తాళ్లపూడి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, చాగల్లు టిడిపి సీనియర్ నాయకులు హరిబాబు, జనసేన మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, జనసేన పట్టణ అధ్యక్షులు దేగల రాము, బిజెపి మండల అధ్యక్షురాలు దేగల సునీత, టిడిపి నాయకులు సూర్యదేవర రంజిత్ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నేడే పనుల జాతర

మెదక్

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టబోయే పనులు ఏకకాలంలో అన్ని గ్రామాలలో ప్రారంభించడం అనే వినూత్న కార్యక్రమంలను ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు.పనుల జాతరలో భాగంగా తేదీ. 22 న శుక్రవారం నాడు కొత్త పనులను ప్రారంభించడానికి ముఖ్యంగా పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫామ్ షెడ్లు, పొలం బాటలు, గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, గ్రామీణ రహదారులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పాల్గొంటా రని, ఇట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా సంబంధించిన ఆయన సూచించారు.

## పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

వెల్దుర్తి

వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా అర్హులైన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆరు లక్షల 79 వేల రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, జగ్గశంకర్ గౌడ్, తలారి మల్లేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ వరకు త్వరలో రెండు లైన్ల రహదారి వైభవం నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంనుండి మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి మోక్షం కలుగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి గురువారం నాడు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సుపరిచితంగా రెండు సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంలో మెదక్ నుండి వెల్దుర్తి వరకు రెండు వరుసల రహదారి త్వరలో నిర్మాణ పనులు చేపడతామని ఆయన అన్నారు. ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్న విషయం కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానానికి తాను తెలియజేశానని, దానికి ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరలో మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి పనుల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి వెల్దుర్తి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీడైరెక్టర్ పోతిరెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బిజినెస్ వాయిస్

## ఐదేళ్లలో రిటైల్ రంగం వృద్ధి డబుల్



దేశంలో రిటైల్ రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా ప్రపంచ వాణిజ్యం తీవ్ర అస్థిరతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో బఫర్‌గా పనిచేసే మనదేశ మార్కెట్ ఇందుకు ఊతమిస్తోంది. ఈ నేపథ్యంలో 2030 నాటికి భారత రిటైల్ రంగం దాదాపు 1.93 ట్రిలియన్ డాలర్ల(రూ. 168 లక్షల కోట్ల)తో రెట్టింపునకు చేరుకుంటుందని డెలాయిట్-ఫిక్కీ సంయుక్త నివేదిక వెల్లడించింది. 2024లో స్ప్రాటింగ్ ఇండియాస్ ప్రైమ్ ఇన్నోవేషన్ మూమెంట్ నివేదిక ప్రకారం, దేశ రిటైల్ రంగం రూ. 75 లక్షల కోట్లుగా ఉంది. దేశంలో ఈ రంగం ఏటా 10 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోంది. ప్రధానంగా డిజిటల్ వినియోగం, ప్రీమియమైజేషన్‌తో పాటు పట్టణ, ఇతర ప్రాంతాల్లో ఈ-కామర్స్ వృద్ధి వేగంగా విస్తరిస్తుండటం, వినియోగం బలంగా ఉండటంతో రిటైల్ రంగానికి కలిసి వస్తుంది. జెన్‌జీ తరం ఖర్చుకు వెనుకాడకపోవడంతో కొనుగోలు శక్తి, డిమాండ్ పటిష్టంగా ఉందని నివేదిక వెల్లడించింది. ఇటీవల పలు దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు పెరుగుతుండటం, సుంకాల విషయంలో సానుకూలంగా మారుతుండటం, ఎగుమతుల్లో ప్రపంచ బ్రాండ్లతో మన దేశ ఉత్పత్తులు పోటీ పడుతున్నాయి. దీనివల్ల మేడ్-ఇన్-ఇండియా వస్తువులకు కొత్త మార్కెట్లు లభిస్తున్నాయని డెలాయిట్ తెలిపింది. ప్రస్తుతం దేశ ఎఫ్ఎంసీజీ, రిటైల్ రంగాలు కొత్త దశకు మారుతున్నాయి. డిజిటల్-ఫస్ట్, ప్రీమియమైజేషన్, క్విక్ కామర్స్ విస్తరణ ద్వారా వృద్ధి వేగవంతంగా కొనసాగుతుందని నివేదిక పేర్కొంది.

## ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీ మినహాయింపు ప్రతిపాదన




ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంను జీఎస్టీ నుంచి మినహాయించాలని కేంద్రం ప్రతిపాదించిందని బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఇన్సూరెన్స్ కమిటీ కన్వీనర్ సామ్రాట్ చౌదరి బుధవారం తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ అమలవుతోంది. 13 మంది సభ్యులతో కూడిన మంత్రుల బృందం బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం తన నివేదికను జీఎస్టీ కౌన్సిల్‌కు సమర్పిస్తుంది. కొన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ఆందోళనలను కూడా ఈ నివేదికలో చేర్చనున్నట్లు ఆయన చెప్పారు. రేట్లను తగ్గించడానికి సభ్యులందరూ ఆమోదం తెలిపారు. కొన్ని రాష్ట్రాలు తమ అభిప్రాయాలను తెలియజేశాయని, రేట్లపై తుది నిర్ణయం కౌన్సిల్ తీసుకుంటుందని పేర్కొన్నారు. బీమాపై కేంద్రం చేసిన మినహాయింపు ప్రతిపాదన ఇటీవల ప్రధాని మోడీ ప్రకటించిన తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చేసింది. ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీని మినహాయించడం వల్ల కేంద్రానికి ఏటా దాదాపు రూ.9,700 కోట్ల ఆదాయం తగ్గుతుందని అంచనా వేశామని సామ్రాట్ చౌదరి పేర్కొన్నారు.

# ఇన్ఫోసిస్ ఉద్యోగులకు బోనస్ ప్రకటన




ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు మంచి వార్తను అందించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్) కోసం బోనస్ ప్రకటించింది. ఇది ఉద్యోగుల తపనకు గట్టి బహుమతి లాగా మారింది. ఈసారి ఇన్ఫోసిస్ సగటున 80 శాతం పనితీరు బోనస్ చెల్లించనుంది. ఇది ఉద్యోగులకు పంపిన అంతర్గత మెమో ద్వారా తెలిసింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఈసారి బోనస్ శాతం పెరిగింది. ముందటి సారి సగటు బోనస్ 65 శాతంగా ఉండగా, ఇప్పుడు 80 శాతానికి చేరింది. ఇది ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. జూన్ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ అంచనాలను మించి ప్రదర్శన ఇచ్చింది. దీంతో కంపెనీ ఈ ప్రోత్సాహక బోనస్‌ను ప్రకటించింది. 2025 జూన్ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ నికర లాభం 8.7% పెరిగి ?6,921 కోట్లకు చేరింది. ఆదాయం కూడా 7.5% పెరిగి ?42,279 కోట్లకు చేరింది. ఈ రెండు గణాంకాలు కంపెనీ బలమైన ఆర్థిక స్థితిని సూచిస్తున్నాయి. ఈసారి బోనస్ ప్రధానంగా బ్యాండ్ 6 లేదా ఆ కింది స్థాయిలో ఉన్న ఉద్యోగులకు వర్తిస్తుంది. అంటే జూనియర్ మరియు మిడ్-లెవల్ ఉద్యోగులకు ఇది వర్తించనుంది. ఉద్యోగుల పనితీరు రేటింగ్‌ను బట్టి బోనస్ శాతం మారుతుంది. ఉత్కృష్టంగా పని చేసిన ఉద్యోగులకు మంచి శాతం బోనస్ అందనుంది. ఉదాహరణకు:పీఎల్6 స్థాయిలో ఉన్న ఉద్యోగులు అత్యుత్తమ రేటింగ్ ఉంటే 85 శాతం బోనస్ పొందతారు. కనీసం 75 శాతం మాత్రం అందుతుంది. పీఎల్4 స్థాయి ఉద్యోగులకు 80 నుంచి 89 శాతం మధ్య బోనస్ లభిస్తుంది. ఇది ఉద్యోగుల పనితీరుపై కంపెనీ పెట్టిన నమ్మకానికి నిదర్శనం. ఇన్ఫోసిస్ ఎప్పుడూ తన ఉద్యోగులను ప్రోత్సహించే విధానాన్నే అనుసరిస్తోంది. మంచి ఫలితాల కోసం కృషి చేసిన వారికి గౌరవాన్ని ఇచ్చే విధంగా ఈ బోనస్ పాలసీ ఉండటం గమనార్హం. ఇది ఉద్యోగుల మధ్య సానుకూల వాతావరణాన్ని కలిగిస్తుంది. ఇన్ఫోసిస్ తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల నిబద్ధతను మరింతగా పెంచే అవకాశం కల్పిస్తుంది. ఉద్యోగుల ప్రోత్సాహానికి ఇది ఒక గొప్ప ఉదాహరణ. మంచి పనికి మంచి బహుమతి ఇవ్వడం ద్వారా కంపెనీ ఎప్పుడూ ముందుంటుందని చూపించింది. ఈ బోనస్ ప్రకటన ఇన్ఫోసిస్‌లో ఉద్యోగంగా పనిచేస్తున్న వారికి ఒక మంచి వార్త. ఇది వర్క్ కల్చర్‌ను మెరుగుపరచడమే కాకుండా, కొత్త లక్ష్యాలవైపు మళ్లే ప్రేరణనిస్తుంది. మంచి పనితీరు చేస్తే, గౌరవం తప్పక వస్తుందనే సందేశాన్ని ఈ కంపెనీ మళ్ళీ నిరూపించింది.

# బ్యాంకు ఉద్యోగాల్లో సిబిల్ స్కోర్ పాత్రపై కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు

కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రక్రియలో సిబిల్ స్కోర్ అవసరం లేదని స్పష్టం చేశారు. బ్యాంకు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంపిక ప్రక్రియలో క్రెడిట్ స్కోర్‌ను సమర్పించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. అయితే, ఆర్థిక క్రమశిక్షణను పాటించే అభ్యర్థులను బ్యాంకులు ఎంపిక చేయడానికి ప్రాధాన్యత ఇస్తాయని ఆయన సూచించారు. ఈ వ్యాఖ్యలు బ్యాంకు ఉద్యోగ ఆకాంక్షులకు స్పష్టతను తీసుకొచ్చాయి. అయినప్పటికీ, బ్యాంకు ఉద్యోగంలో చేరే సమయంలో అభ్యర్థులు తమ క్రెడిట్ స్కోర్‌ను సమర్పించాల్సి ఉంటుందని మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. ఇది బ్యాంకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఆర్థిక బాధ్యతను పరిగణనలోకి తీసుకునే విధానంలో భాగమని ఆయన పేర్కొన్నారు. బ్యాంకులు తమ సిబ్బంది




నుండి ఉన్నత ప్రమాణాలను ఆశిస్తాయని, ఇందులో ఆర్థిక స్థిరత్వం కూడా ఒక ముఖ్యమైన అంశమని ఆయన ఉద్ఘాటించారు. సిబిల్ రికార్డు అప్‌డేట్ కాని సందర్భాల్లో, అభ్యర్థులు సంబంధిత బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ నుండి నో-ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ పొందాలని మంత్రి సూచించారు. ఈ చీజ అనేది అభ్యర్థి ఆర్థిక బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారని నిర్ధారించే ఒక ముఖ్యమైన డాక్యుమెంట్‌గా పనిచేస్తుంది. ఈ విధానం ద్వారా బ్యాంకులు తమ ఉద్యోగుల ఆర్థిక నీతిని నిర్ధారించుకోవడానికి ప్రయత్నిస్తాయని ఆయన వివరించారు. ఆర్థిక క్రమశిక్షణ ఉన్న వ్యక్తులనే బ్యాంకులు తమ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆశిస్తున్నాయని మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఈ నేపథ్యంలో, బ్యాంకు ఉద్యోగ ఆకాంక్షులు తమ క్రెడిట్ హిస్టరీని సక్రమంగా నిర్వహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవచ్చని ఆయన సూచించారు. ఈ వ్యాఖ్యలు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి మార్గదర్శకంగా నిలుస్తాయి.

# ఆసియా కప్‌లో ఆడేందుకు భారత జట్టుకు గ్రీన్ సిగ్నల్!

## మల్టీ నేషనల్ టోర్నీలు అడ్డుకోబోమన్న క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలు..!

భారత క్రికెట్ జట్టు వచ్చే నెలలో ఆసియా కప్‌లో పాల్గొననున్నది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌ను టీమిండియా ఆడుతుందా? లేదా? అన్న అనుమానాలున్నాయి. అయితే, తాజాగా బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. భారత జట్టును ఆసియా కప్‌లో పాల్గొనకుండా కేంద్ర ప్రభుత్వం ఆపదంటూ క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం పేర్కొంది. ఇప్పటికే భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని, ఆసియా కప్ వంటి టోర్నమెంట్లలో జట్లు ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొన్నట్లుగా నివేదిక తెలిపింది. ఆసియా కప్ సెప్టెంబర్ 9న మొదలు కానున్నది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని గుర్తు చేస్తూ అమాయక పర్యాటకుల ప్రాణాలు తీశారని.. ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే దేశంతో క్రికెట్ ఏంటని పలువురు మండిపడుతున్నారు. ఆసియా కప్‌ను బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య ఇప్పటికే ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని.. మల్టీ నేషనల్ టోర్నీల్లో ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ కార్యకలాపాలకు సంబంధించి పాకిస్తాన్‌తో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఓ విధానం అమలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. పాకిస్తాన్‌తో పాల్గొనే క్రీడా కార్యకమాలపై భారతదేశ విధానం.. ఆ దేశంతో



వ్యవహరించే మొత్తం విధానాన్ని ప్రతిబింబిస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. 'ఒక దేశంలోని ద్వైపాక్షిక క్రీడా కార్యక్రమాల విషయానికి వస్తే.. భారత జట్లు పాకిస్తాన్‌లో జరిగే పోటీల్లో పాల్గొనవు.. పాకిస్తాన్ జట్లను భారత్‌లో ఆడేందుకు అనుమతించమని.. అయితే, మల్టీ నేషనల్ టోర్నీలు మాత్రం ప్రభావితం కావు. ఆసియా కప్ మల్టీ నేషనల్ టోర్నీ కాబట్టి భారత క్రికెట్ జట్టును మేం అడ్డుకోం. కానీ, పాకిస్తాన్ భారత గడ్డపై ద్వైపాక్షిక మ్యాచులు ఆడటానికి అనుమతించం. కానీ, ఒలింపిక్ చార్టర్‌కు కట్టుబడి ఉన్నందున మల్టీ నేషనల్ టోర్నమెంట్‌లలో ఆడకుండా వారిని ఆపం' అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆసియా కప్ ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో జరుగనున్నది. ఈ టోర్నీకి యూఏఈ వేదికగా జరుగనున్నది. భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూపులో ఉన్న విషయం తెలిసిందే. వాస్తవానికి ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. టోర్నీ బీసీసీఐ నిర్వహించనుండగా.. యూఏసీ వేదికగా నిర్వహించనున్నారు. ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్, యూఏఈ, బంగ్లాదేశ్, శ్రీలంక, ఒమన్ జట్లు కూడా ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్నాయి.

అయితే, ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్ సంఘటనల నేపథ్యంలో మ్యాచ్‌పై పలు పార్టీల నేతలతో పాటు పలువురు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసియా కప్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల భారత క్రికెటర్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో పాకిస్తాన్‌తో ఆడటానికి నిరాకరించిన విషయం తెలిసిందే. హర్భజన్ సింగ్, కేదార్ జాదవ్ వంటి చాలా మంది మాజీ క్రికెటర్లు ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో ఆడవద్దని విజ్ఞప్తి చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత రెండు చిరకాల ప్రత్యర్థులు పోటీపడడం ఇదే మొదటిసారి. ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ జట్లు మూడుసార్లు పోటీపడే అవకాశం ఉంది. గ్రూప్ దశ తర్వాత, రెండు జట్లు సూపర్ ఫోర్ దశలో, ఫైనల్‌లో కూడా తలపడే అవకాశాలు ఉన్నాయి. ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరగనుంది. భారత జట్టు సెప్టెంబర్ 10న యుఏఈతో జరిగే ఆసియా కప్‌లో తన తొలి మ్యాచ్‌ను ఆడుతుంది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడుతుంది, గ్రూప్ దశలో తన చివరి మ్యాచ్ సెప్టెంబర్ 19న ఒమన్‌తో జరుగుతుంది.

## ముంబయి జట్టుకు షాక్.. కెప్టెన్సీకి అజింక్య రహానే గుడ్ బై..!



సుదీర్ఘమైన దేశవాళీ క్రికెట్ సీజన్ ప్రారంభానికి ముందు ముంబయి క్రికెట్ జట్టుతో పాటు అభిమానులకు షాక్ తగిలింది. సీనియర్ బ్యాట్స్‌మెన్ అజింక్య రహానే కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. జట్టు కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇదే సమయం మంచి సమయమని పేర్కొన్నాడు. ముంబయి జట్టుకు నాయకత్వం వహించడం, టోర్నమెంట్ గెలువడం తనకు చాలా గౌరవమని పేర్కొన్నాడు. ఇప్పుడు కొత్త దేశవాళి సీజన్ ప్రారంభం కానుందని.. కొత్త బాధ్యతల కోసం.. కొత్త కెప్టెన్సీని సిద్ధం చేయడం అవసరమని తాను భావిస్తున్నానని.. ఈ మేరకు కెప్టెన్సీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను బ్యాట్స్‌మెన్‌గా పూర్తిగా కట్టుబడి ఉంటానని.. తాజా ట్రోఫీని గెలిచే లక్ష్యంతో ముంబయి తరఫున ఆడటాన్ని కొనసాగిస్తానని పేర్కొన్నారు. రహానే కెప్టెన్సీలో ముంబయి దేశీయ క్రికెట్‌లో స్థిరత్వం సాధించడంతో పాటు విజేతగా నిలిచింది. రహానే నాయకత్వంలో ముంబయి 2023-24 సీజన్‌లో రంజీ ట్రోఫీని గెలిచింది. 2024-25లో ఇరానీ కప్, 2022-23లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలోనూ జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ విజయాలు రహానే కెప్టెన్సీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాయి. 201 ఫస్ట్-క్లాస్ మ్యాచుల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన రహానే.. కెప్టెన్సీని వదులుకున్నా తాను మాత్రం రిటైర్డ్ కావడం లేదని స్పష్టం చేశాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాట్స్‌మన్‌గా ఆడుతూనే ఉంటానని చెప్పుకొచ్చారు. బ్యాట్స్‌మన్ పాత్రలో పూర్తి ఉత్సాహంతో, నిబద్ధతతో ఆడుతానని రహానే చెప్పాడు. ముంబయి జట్టులో ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. వీరందరికీ నాయతక్వ లక్షణాలు ఉన్నాయి. రహానే నిర్ణయంతో రాబోయే కాలంలో జట్టుకు కొత్తగా దిశా నిర్దేశం చేస్తుందని భావిస్తున్నారు. కొత్తగా కెప్టెన్సీ రేసులో శ్రేయాస్ అయ్యర్ ముందున్నాడు. రహానే చివరిసారిగా ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో 13 మ్యాచ్‌ల్లో 390 పరుగులు చేశాడు. ముంబయి కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలనే నిర్ణయంతో.. రాబోయే సీజన్‌లో కేకేఆర్ అతన్ని కెప్టెన్‌గా కొనసాగిస్తుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది అక్టోబర్ 15 నుంచి కొత్త రంజీ సీజన్ మొదలు కానున్నది. ముంబయి జట్టు తన తొలి మ్యాచ్‌ను జమ్మూ కశ్మీర్‌తో ఆడనున్నది.

క్రీడా వాయిస్

## 'నోటికొచ్చినట్లు వాగొద్దు.. టీమిండియాకు దొరికిన వజ్రం అతడు'




టీమిండియా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై గత కొన్నాళ్లుగా విమర్శల వర్షం కురుస్తోంది. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా ఐదింట అతడు మూడు టెస్టులు మాత్రమే ఇందుకు ప్రధాన కారణం. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసమే బుమ్రా విషయంలో తాము ఈ నిర్ణయం తీసుకున్నామని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ముందుగానే ప్రకటించాడు. తగినట్లుగానే ఆండర్సన్-టెండుల్కర్ ట్రోఫీలో లీడ్స్, లార్డ్స్, మాంచెస్టర్ టెస్టుల్లోనే బుమ్రా ఆడాడు. అతడు ఆడిన ఈ మ్యాచ్‌లలో రెండింట టీమిండియా ఓడింది. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్లు బుమ్రా తనకు నచ్చినపుడు విశ్రాంతి తీసుకుని.. నచ్చినపుడు ఆడటాన్ని విమర్శించారు. మరికొందరు మాత్రం బుమ్రా ఆడితేనే టెస్టుల్లో భారత జట్టుకు ఓటమి తప్పదని ట్రోల్ చేశారు.

నోటికొచ్చినట్లు వాగొద్దు

ఇక ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ను శుబ్‌మన్ గిల్ సేన 2-2తో సమం చేసింది. తదుపరి టీమిండియా ఆసియా టీ20 కప్ టోర్నీ ఆడనుండగా.. బుమ్రా ఈ జట్టులో భాగంగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ బ్యాటర్ మహ్మద్ కైఫ్ బుమ్రా విమర్శకులకు ఘాటుగా కౌంటర్ ఇచ్చాడు. "ఇంగ్లండ్‌లో బుమ్రా ఆడని మ్యాచ్‌లలోనే టీమిండియా గెలిచిందని నోటికొచ్చినట్లు మాట్లాడేవాళ్లు.. నోళ్లు తెరిచేముందు కాస్త జాగ్రత్తగా ఉండలి. బుమ్రా ఒక్కడే ఫార్మాట్లకు అతీతంగా జట్టును ఎన్నిసార్లు గెలిపించాడో మీకు తెలుసా?

టీమిండియాకు దొరికిన అరుదైన వజ్రం

అతడొక మ్యాచ్ విన్నర్. టీమిండియాకు దొరికిన అరుదైన వజ్రం. అతడి గురించి మాట్లాడే అర్హత ఎవరికీ లేదు. అతడి కెరీర్‌పై ఒక్క మచ్చ కూడా లేదు. తనెంతో అంకితభావం గల ఆటగాడు" అని బుమ్రాపై కైఫ్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఇక ఆసియా కప్ టోర్నీలో బుమ్రా అన్ని మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదన్న కైఫ్.. ఒమన్, యూఏఈ వంటి జట్లతో ఆడేటపుడు విశ్రాంతి తీసుకోవచ్చని అభిప్రాయపడ్డాడు. ఈసారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరుగుతుంది కాబట్టి.. ఒక్కో మ్యాచ్‌లో కేవలం నాలుగు ఓవర్లే వేయాల్సి ఉన్నందున సమస్య ఉండదని పేర్కొన్నాడు.

యూఏఈ వేదికగా..

ఏదేమైనా భారత టీ20 జట్టులో బుమ్రా పాత్ర ముఖ్యమని.. అతడు లేని జట్టును ఊహించుకోలేమని కైఫ్ పేర్కొన్నాడు. కాగా సెప్టెంబరు 9- 28 వరకు యూఏఈ వేదికగా ఆసియా కప్-2025 టోర్నీకి షెడ్యూల్ ఖరారైంది. కాగా ఇప్పటి వరకు తన కెరీర్‌లో 70 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా.. 89 వికెట్లు కూల్చాడు. ఇ?క ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఈ రైటార్మ్ పేసర్ 145 మ్యాచ్‌లలో కలిపి 183 వికెట్లు కూల్చాడు.

# ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా గుర్రం పాపిరెడ్డి. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథ తో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు సురేష్ గంగుల క్యాచీ లిరిక్స్ అందించగా, లక్ష్మి మేఘన, ఎంసీ చేతన్ ఎనర్జిటిక్ గా పాడారు. కృష్ణ సౌరభ్ ఆకట్టుకునే ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏరు దాటివేయ్, ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఓ రూటు వేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏక్ మార్ 1234 తుక్కడ, నింగినుంచి ఊడిపడ్డ వాడు ఎవ్వడు ఇక్కడ, మంకీ నుంచి వచ్చిన వాళ్లే కదా అందరు ఇక్కడ, నీరసించి నీరుగారి ఉండిపోకు ఎక్కడ..' అంటూ మంచి బీట్‌తో పాటు ర్యాప్ స్టైల్లో సాగుతుంది ఈ పాట.


# రామ్ కొత్త సినిమా.. రిలీజ్ డేట్ ఎప్పుడంటే?

స్కంద, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో డిజాస్టర్స్ ఎదుర్కొన్న హీరో రామ్.. మాస్ పక్కనబెట్టేశాడు. క్లాస్ సినిమా చేశాడు. అదే 'ఆంధ్ర కింగ్ తాలుకా'. ట్రెండింగ్ బ్యూటీ భాగ్యశ్రీ హీరోయిన్. ఇదివరకే ఓ మెలోడీ పాట రాగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఇప్పుడు రిలీజ్ తేదీని ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటికే చాలావరకు సినిమాలన్నీ రిలీజ్ డేట్స్ ఫిక్స్ చేసేసుకున్నాయి. వచ్చే రెండు నెలల్లో రవితేజ 'మాస్ జాతర', తేజ సజ్జా 'మిరాయ్', అనుష్క 'ఘాటీ', పవన్ కల్యాణ్ 'ఓజీ', రిషభ్ శెట్టి 'కాంతార' తదితర చిత్రాలు రాబోతున్నాయి. డిసెంబరులో 'రాజాసాబ్' లైనులో ఉంది. దీంతో కొత్త సినిమాలొచ్చినా సరే అన్ సీజన్‌లోనే రావాల్సి ఉంటుంది. ఇప్పుడు రామ్ చిత్రం కూడా నవంబర్ 28న షెడ్యూల్ చేశారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. అయితే 'ఆంధ్ర కింగ్ తాలుకా' సినిమాకు చిన్న ప్రాబ్లమ్ ఉంది. ఇదొచ్చిన వారానికి 'రాజాసాబ్' రిలీజ్ కానుంది. ఒకవేళ ఇది సంక్రాంతికి వాయిదా పడినా, అదే తేదీకి 'అఖండ 2' రావొచ్చని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ రెండింటిలో ఏది రిలీజైనా సరే రామ్ చిత్రానికి కలెక్షన్స్ పరంగా ఇబ్బంది ఉండొచ్చు. 'ఆంధ్ర కింగ్ తాలుకా' చిత్రం హీరోలని అభిమానించే ఫ్యాన్ బయోపిక్ అని చెప్పారు. ఇందులో భాగ్య శ్రీ హీరోయిన్. అయితే ఈ సినిమా చేస్తున్నప్పుడే రామ్-భాగ్యశ్రీ ప్రేమలో పడ్డారని, ప్రస్తుతం డేటింగ్ కూడా చేస్తున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.









# ఓటీటీలో కాజోల్ హార్రర్ థ్రిల్లర్ మా డిజిటల్ డెబ్యూ..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ హీరోయిన్ల జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బాలీవుడ్ భామ కాజోల్ ఈ ఏడాది జూన్‌లో మైథలాజికల్ హార్రర్ థ్రిల్లర్ మా సినిమాతో థియేటర్లలోకి వచ్చింది కాజోల్. అజయ్ దేవ్‌గన్ నిర్మించిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. విశాల్ ఫురియా డైరెక్ట్ చేసిన ఈ చిత్రం సైతాన్ యూనివర్స్‌లో వచ్చిన మా ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద రూ.51.64 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. థియాట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు ఆగస్టు 22న (నేడు) డిజిటల్ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నట్టు ఓటీటీ ప్లాట్‌ఫాం అధికారికంగా ప్రకటించింది. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో మా డబ్బింగ్ వెర్షన్లు ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తాయనేది తెలియాల్సి ఉంది. మరి నెట్‌ఫ్లిక్స్‌లో హార్రర్ థ్రిల్లర్‌కు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో రోనిత్ రాయ్, ఇంద్రనీల్ సేన్ గుప్తా, ఖెరిన్ శర్మ, జితన్ గులాటి, జితేంద్ర కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని దేవ్‌గన్ ఫిలిమ్స్, జియో స్టూడియోస్, పనోరమ స్టూడియోస్ బ్యానర్లపై అజయ్ దేవ్‌గన్, జ్యోతి దేశ్ పాండే, కుమార్ మంగత్ పాఠక్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com